teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 214 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 3 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




02

**ఈనెల 9న ప్రారంభంకానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాలు**

పలు ముఖ్యమైన అంశాల **చర్చకు అవకాశం**




## ఎన్నికల సంఘం నిర్ణయం దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సంఖ్యను 1200 నుంచి 1500కి పెంచుతూ ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ అంశంపై మూడు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని ఈసీని అత్యున్నత న్యాయస్థానం

మిగతా 2 లో



# 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది

'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం

సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి

ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు



న్యూ ఢిల్లీ, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ

మిగతా 2 లో

# రాజ్యాంగంపై చర్చకు విపక్షాలు డిమాండ్

**చర్చకు లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరూ అంగీకారం**



పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చకు విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే వారం రాజ్యాంగంపై చర్చకు లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరూ అంగీకరించారు. సోమవారం స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): సమావేశం అనంతరం రాజ్యాంగంపై చర్చ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ప్రకటించారు. లోక్‌సభలో డిసెంబర్ 13, 14 తేదీల్లో, రాజ్యసభలో 16, 17 తేదీల్లో రాజ్యాంగంపై చర్చ జరుగుతుందని స్పష్టం చేశారు. చర్చ అనంతరం

మిగతా 2 లో




## 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వడానికి భారత్ చర్చలు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఒలింపిక్ క్రీడల హోస్ట్ ఎంపిక ప్రక్రియతో వ్యవహరించే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి చెందిన ప్రత్యేక సంస్థ ఫ్యూచర్ హోస్ట్ కమిషన్‌తో ఇండియన్

మిగతా 2 లో

## మరోసారి తెలంగాణకు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదల**



హైదరాబాద్, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ లో పర్యటించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మరోసారి తెలంగాణకు రానున్నారు. రెగ్యులర్ షెడ్యూల్ లో భాగంగా శీతాకాల

మిగతా 2 లో



# చెల్పాక ఎన్‌కౌంటర్ బూటకమని ఆరోపణలు

రాష్ట్ర పౌరహక్కుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం

తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన పౌరహక్కుల సంఘం

హైదరాబాద్, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఆదివారం (డిసెంబర్ 1) ఉదయం 6.15 గంటల సమయంలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక సమీప పొలకమ్మ వాగు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు- గ్రేహౌండ్స్ బలగాల మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మరణించినట్లు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ప్రకటించారు. మృతుల్లో తెలంగాణకు చెందిన ఒక

మిగతా 2 లో

## రాష్ట్రాల విభజన అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య సమావేశం

**అధికారుల కమిటీ సమావేశానికి ప్రాధాన్యం**



రెండు తెలుగు రాష్ట్రాల విభజన అంశాలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో సోమవారం సమావేశం అయ్యారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలపై ఏపీలో తొలిసారిగా సీఎస్‌లు భేటీ అయ్యారు.

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): అధికారుల కమిటీ సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకుంది. ఏపీ - తెలంగాణా సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ సమావేశం జరిగింది. విభజన చట్టంలోని 9.10 షెడ్యూలు

మిగతా 2 లో




## ఈ నెల 7 నుంచి జనవరి 2 వరకు సీఎం కప్ క్రీడోత్సవాలు

**ప్లేయర్ల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యం**

హైదరాబాద్, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఈ నెల 7 నుంచి జనవరి 2 వరకు సీఎం కప్ -2024 క్రీడోత్సవాలు జరుగనున్నాయి. గ్రామీణ ప్రాంత ప్లేయర్ల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్) ఛైర్మన్ శివసేనా రెడ్డి తెలిపారు. ఈ క్రీడోత్సవాల్లో 36 ఈవెంట్స్ మూడు దశల్లో నిర్వహించనున్నట్లు శివసేనా రెడ్డి వెల్లడించారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ నెల 7, 8 లోపు ఆన్‌లైన్‌లో సీఎం కప్ 2024.telangana.gov.inలో

మిగతా 2 లో



## స్పీడు పెంచిన ఎమ్మెల్సీ కవిత

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చేసే కామెంట్లలోనూ పదును

తాజాగా ఆమె మరో కీలక నిర్ణయం

ఉమ్మడి జిల్లా వారీగా డిసెంబర్ 4 నుంచి సమీక్ష సమావేశాలు

02

## ప్రభుత్వ ఉద్యోగి మరణ అంత్యక్రియల ఛార్జీలు పెంపు

**తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం**




తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగి మరణించినప్పుడు ఇచ్చే అంత్యక్రియల ఛార్జీలు పెంచింది. ఇప్పటివరకు అంత్యక్రియల ఖర్చు రూ.20 వేలు ఉండగా దానిని రూ.30 వేలకు పెంచుతూ ప్రభుత్వం

మిగతా 2 లో

## మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై స్పందించిన తెలంగాణ డీజీపీ

స్పృహ కోల్పోయాక కాల్పులు జరుపామనడం అవాస్తవం

దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీ నియామకం



హైదరాబాద్, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఏటూరునాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పలువురు పౌరహక్కుల సంఘం నేతలు ఆరోపిస్తున్నారు. భోజనంలో మత్తు పదార్థాలు కలిపి ఆ తర్వాత ఎన్‌కౌంటర్ చేశారనే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో

మిగతా 2 లో

## మాలల సింహగర్జన కార్యక్రమంపై మందకృష్ణ మాదిగ ఫైర్

**అంబేద్కర్ స్ఫూర్తికి భిన్నంగా నడుస్తున్నారని విమర్శలు**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ పోరాట స్ఫూర్తిని ఈ దేశంలో ముందుకు నడిపించేది మాదిగలేనని ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ అన్నారు. మాలల సింహగర్జన కార్యక్రమంపై మందకృష్ణ మాదిగ ఫైర్



మిగతా 2 లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఓటింగ్ యంత్రాలు.. చీటింగ్ తంత్రాలు?

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను ప్రవేశపెట్టిన కొంత కాలానికే ఆ పద్ధతి మీద పలు రాజకీయ పక్షాలు సందేహాలు వ్యక్తం చేయడం మొదలైంది. ఇవాళ ఎలక్ట్రానిక్ ఓటింగ్ ను గట్టిగా సమర్థిస్తున్న కొన్ని రాజకీయ పక్షాలు ఒకప్పుడు ఇంటి పైకప్పు ఎక్కి 'ఈ పద్ధతి తప్పుల తడకగా ఉంది మాకు మళ్ళీ పేపర్ బ్యాలెట్ కావాలి' అని అరిచి గీపెట్టిన సందర్భాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రధాన రాజకీయ పక్షాలు గత 10 ఏళ్ల కాలంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ పట్ల అనేక అనుమానాలు వెలిబుచ్చుతున్న విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఏర్పడిన తొలి ప్రభుత్వం ఆ తర్వాత గడువు కంటే ముందు 2018 లోనే ఎన్నికలకు వెళ్ళింది. ఆనాటి ఫలితాలు అనుమానాల్ని రేకెత్తించాయి. పోలైన ఓట్ల కంటే చాలా ఎక్కువ సంఖ్యలో ఓట్ల లెక్కింపు జరగడం అనుమానాలకు తావిచ్చింది. అప్పుడు అధికారంలో ఉన్న పార్టీ భారీ మెజారిటీతో ఎక్కువ స్థానాలను గెలుచుకోవడం వాస్తవ

పరిస్థితికి భిన్నంగా ఉందనే విమర్శలు కూడా వచ్చాయి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను అధికారంలో ఉన్నవాళ్లు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని అనుమానాలు బలపడటం మొదలైంది. ఆ తర్వాత కొద్ది మాసాలకే 2019లో జరిగిన లోకసభ ఎన్నికలలో ఫలితాలు మరిన్ని అనుమానాలకు దారితీసాయి. అది 1983 సార్వత్రిక ఎన్నికల సమయం.. భారతదేశంలో అప్పుడప్పుడే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను ప్రయోగాత్మకంగా ప్రవేశపెడుతున్నారు. ఆ ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలోని అప్పటి మహబూబ్ నగర్ జి ల్లాలో ఉన్న షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ద్వారా పోలింగ్ జరిగింది. ఆ కారణంగానే ఆ ఎన్నికల ఫలితాల రోజున లెక్కింపు మొదలైన మొ దటి గంటలోనే షాద్ నగర్ ఫలితం వెలువడి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ శంకర్రావు గెలుపొందారు. బోణీ కాంగ్రెస్ చేయడంతో ఇంకేముంది అప్పుడే పుట్టిన తెలుగుదేశం పార్టీకి పుట్టగతులు ఉండవని ఎన్‌టీ రామారావు అల్లుడు నారా చం ద్రబాబు నాయుడుతో సహా కాంగ్రెస్ వారంతా భావించారు. ఆ భావనను తలకిందులు చేస్తూ తర్వాత దాదాపు 100 ని యోజకవర్గాలవరకు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు. ఆ ఎన్నికల్లో ఎన్టీ రామారావు అప్పుడే స్థాపించిన తెలుగుదేశం పార్టీ అత్యద్భుత విజయాన్ని సాధించిన విషయం అందరికీ తెలిసిందే. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లవల్ల ఓట్ల లెక్కింపు సుల భం అవుతుంది, ఫలితం త్వరగా వెలువడుతుందన్న విషయం ఆరోజు అందరికీ అర్థం అయిపోయింది. తర్వాతి కాలంలో దేశంలో దశలవారీగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ ను ప్రవేశపెట్టి చివరికి పేపర్ బ్యాలెట్ లేకుండానే మనం ఎలక్ట్రానిక్ ఓటింగ్ కు పోతున్న సంగతి కూడా అందరికీ తెలుసు. అమెరికా అభివృద్ధి చెందిన దేశాలతో సహా పలు ఇప్పటికీ పేపర్ బ్యాలెట్‌నే వాడుతున్నారు. భారతదేశంలో మాత్రం టెక్నాలజీని అందిపుచ్చుకొని సులువైన మార్గంలో ఎన్నికలు నిర్వహించగలుగుతున్నామని చెప్పి గర్వపడు తూ ఉండేవాళ్ళం నిన్నటిదాకా. అందుకు కారణాలు అనేకం. పేపర్ బ్యాలెట్ వల్ల ఓట్ల లెక్కింపునకు చాలా సమయం పడుతుందనే విషయంతోపాటు దుండగులు దాడిచేసి వాటిని చిం చేసే, కాల్చేసే అవకాశం కూడా ఉండేది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతి రాక మునుపు ఓట్ల లెక్కింపు ఒక పెద్ద కార్యక్రమంగా ఉండేది. పూర్తి ఫలితాలు వెలువడడానికి కనీసం రెండున్నర రోజులు పట్టేది. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని ఒక విభాగంలో విలేకరులు కూర్చుని ఎన్నికల ఫలితాలను తెలుసు కోవడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసేది. వంతులవారీగా డ్యూటీలు వేసుకుని విలేకరులు రెండు రోజులపాటు సచివాలయం లో ఉ ండి పోవాల్సిన పరిస్థితి. అయితే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను ప్రవేశపెట్టిన కొంత కాలానికే ఆ పద్ధతి మీద పలు రాజకీయ పక్షాలు సందేహాలు వ్యక్తం చేయడం మొదలైంది. ఇవాళ ఎలక్ట్రానిక్ ఓటింగ్ ను గట్టిగా సమర్థిస్తున్న కొన్ని రాజకీయ పక్షాలు ఒకప్పుడు ఇంటి పైకప్పు ఎక్కి 'ఈ పద్ధతి తప్పుల తడకగా ఉంది మాకు మళ్ళీ పేపర్ బ్యాలెట్ కావాలి' అని అరిచి గీపెట్టిన సం దర్భాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రధాన రాజకీ య పక్షాలు గత 10 ఏళ్ల కాలంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ పట్ల అనేక అనుమానాలు వెలిబుచ్చుతున్న విషయం తెలిసిందే. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు మొరాయించడం, పనిచేయకపోవడం వంటివి చిన్నచిన్న సమస్యలు. వాటిపట్ల ఓటర్లలో నమ్మ కం కలిగించడానికి, రాజకీయ పక్షాలు కూడా వాటిని నమ్మడానికి ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఒక పద్ధతి వివి ప్యాట్లు. మన ఓటు ఎవరికి వేసామన్నది ఆ వివి ప్యాట్లల్లో ముద్రితమై ఉంటుంది. యంత్రం తప్పు చేసిందని ఎవరైనా అనుమానపడితే వివి ప్యాట్లను లెక్కించి వారి అనుమానాలను నివృత్తి చేయాలి. ఇదంతా ఒక ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్య పద్ధతి. ఇటువంటి ప్రజాస్వామ్య సాంప్రదాయాలని కాపాడవలసిన బాధ్యత స్వయం ప్రతిపత్తి కలిగి ఉండే కేంద్ర ఎన్నికల సంఘానిది, దానికి బాధ్యులైన అధికారులు అందరిదీ కూడా. అయితే గత కొంతకాలంగా ఇందుకు భిన్నమైన పరిస్థితి దేశంలో నెలకొని ఉ ండడమే కొన్ని రాజకీయ పక్షాలు ఆందోళన వెలిబుచ్చడానికి కారణం అయింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఏర్పడిన తొలి ప్రభుత్వం గడువు కంటే ముందు 2018 లోనే ఎన్నికలకు వెళ్ళింది. ఆనాటి ఫలితాలు అనుమానాల్ని రేకెత్తించాయి. ఓట్ల లెక్కింపు జరగడం అనుమానాలకు తావిచ్చింది. అప్పుడు అధికారంలో ఉ న్న పార్టీ భారీ మెజారిటీతో ఎక్కువ స్థానాలను గెలుచుకోవడం వాస్తవ పరిస్థితికి భిన్నంగా ఉందనే విమర్శలు కూడా వచ్చాయి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను అధికారంలో ఉన్నవాళ్లు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని అనుమానాలు బలపడటం మొదలైంది. ఆ తర్వాత కొద్ది మాసాలకే 2019లో జరిగిన లోకసభ ఎన్నికలలో ఫలితాలు మరిన్ని అనుమా నాలకు దారి తీసాయి. అక్కడి నుండి వరుసగా ఎక్కడో ఏదో ఒక మూల ఒక రాజకీయ పక్షం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల మీద సందేహాలు వెలిబుచ్చడం సర్వసాధారణంగా మారింది. ఈ అనుమానాలను నివృత్తి చేయడానికి పూర్తి ప్రయత్నం ఏనాడూ చేయలేదు. 2024లో లోకసభ ఎన్నికలతోపాటు శాసనసభకు ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. అక్కడి ఎన్నికల సంఘం, దాని అధికారులు వ్యవహరించిన తీరు పలు అనుమా నాలు కలిగిస్తున్నదని చెప్పి అక్కడి ప్రస్తుత ప్రతిపక్షం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫిర్యాదు చేస్తూ ఉన్నారు.

# ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్):లి సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె. వీరబ్రహ్మాచారి, సంబధిత అధికారులతో కలిసి సోమవారం ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేదా వారికి కావలసిన సమాచారం అందించాలని కోరారు. ఈ సోమవారం వివిధ సమస్యలపై (104) దరఖాస్తు చేశారు అందులో నెల్లికుదురు మండలం, రాజుల కొత్తపల్లి గ్రామం కు చెందిన బొల్లంపల్లి వెంకన్న, తన భూమి వేరే వ్యక్తి పేరుపై పడిందనీ తన పేరు మీదికి మార్చవలసిందిగా దరఖాస్తు చేశారు. నరసింహులపేట మండలం, బోడక తండా వాసులు తమకు అంగన్వాడి టీచర్ ను నియమించవలసిందిగా దరఖాస్తు చేశారు. పెద్ద వంగర మండలం, వడ్డే కొత్తపల్లి కి చెందిన లావుడ్యా మోహన్ బాబు, ధరణి పోర్టల్ లో భూమి రిజిస్ట్రేషన్ కోసం పెట్టిన దరఖాస్తును రద్దు రద్దు చేయాలని దరఖాస్తు చేశారు. గూడూరు మండలం, గోపాలపురం కు చెందిన గుండ దుర్గమ్మ, పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేశారు. మరిపెడ మండలం, చిల్లంచర్ల గ్రామానికి చెందిన తన భూమి తప్పుగా నమోదు అయిందని సరి చేయాలని దరఖాస్తు చేశారు. మహబూబాబాద్ మండలం గుమ్ముదురు కు రైతు చిట్యాల పద్మ, తన భూమిలో నుండి అనుమతి లేకుండా రోడ్డు వేస్తున్నారని నిలిపివేయవలసిందిగా దరఖాస్తు చేశారన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీఈవో ఏ.రవీందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ మరియన్న, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి మైనింగ్ వెంకటరమణ, డిఎఫ్ఓ అన్న వీరన్న, ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్, సిడిపిఓ శిరీష, కలెక్టరేట్ సూపరిండెంట్లు మదన్ గోపాల్, భద్రకాళి, బాలకృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను హెచ్.ఐ.వి.రహిత జిల్లాగా కృషి చేయాలి

**– అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాను హెచ్.ఐ.వి.రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మహబూబాద్ లెనిన్ వత్సల్ టోప్పో పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఐ యం ఏ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన అనంతరం ఐ.యం.ఏ హాల్ జరిగిన కార్యమంలో ఆయన మాట్లాడు తూ హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు.అంతే కాకుండా విద్యార్థులు, అన్నీ శాఖల సమన్వయంతో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ వ్యాది నివారణ లో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి మురళీధర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నిర్వహిస్తున్న కార్యక్రమాల పైన వివరించడం జరిగింది హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియ జేశారు. ఐ ఎం ఎ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ మాట్లాడుతూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ సురేశ్ గారు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న, ఆర్ యం ఓ డాక్టర్ జగదీశ్వర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీమతి లీల, ఏ ఆర్ టి సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సురేందర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎయిడ్స్ ప్రాజెక్టు సి యెస్ ఓ సారయ్య, ఎస్ ఎస్ కె రమేష్ సర్వోదయ యూత్ యన్ జి ఓ శాంతారాజ్, విహన్ స్వచ్ఛంద సంస్త ప్రతినిదులు, ఆరోగ్య విద్యా బోదకులు కె వి రాజు,గీత, డి పి యం ఓ లు లవరం, యెల్లయ్య, వాల్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టి యన్ జి ఓ జిల్లా అధ్యక్షులు వి శ్రీనివాస్, టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, వైద్యాధికారులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు, ఐసిటిసి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

**– అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి**



ములుగు జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్ తో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ – 19, పెన్షన్లు – 1, ఇందిరమ్మ ఇండ్లు – 5 ఉద్యోగ ఉపాధి కొరకు – 6 ఇతర శాఖలకు సంబంధించినవి – 23, మొత్తం 54 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, ఈ ఈ పంచాయితి రాజ్ అజయ్ కుమార్, డిఎఓ తేజోవతి, డి డబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో భోజనం అందించాలి

**– తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొ. పిఎల్ విశ్వేశ్వర్ రావు**



ములుగు జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కాలంలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు గారు ములుగు జిల్లాలో వివిధ పాఠశాలలను మరియు హాస్టళ్లను సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా వారు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల వెంకటాపూర్, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ బండారుపల్లి, తెలంగాణ మోడల్ స్కూల్ జవహర్ నగర్, కస్తూర్బా గాంధీ విద్యాలయం జవహర్ నగర్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ ములుగు పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రకటించిన మెనూ ఆధారంగా విద్యార్థులకు భోజనం అందించాలని, కూరగాయలు, కిరాణా సరుకులు, వంటనూనె, పండ్లు, మిగతా భోజన సామాగ్రి అందించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వారు అన్నారు. వంట గది, డైనింగ్



హాల్స్ పరిశుభ్రత పాటించాలని అన్నారు. అదేవిధంగా పాఠశాల పరిసరాలు, భోజనగది పరిసరాలు నీరు నిల్వ ఉండకుండా దోమలు కీటకాలు సంచరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఐటీడీఏ డిడి పోచం, ACMO రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది..

# పది రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోబీటి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పది రోజుల్లో ఇందిరమ్మ మంజూరు కార్యక్రమంచేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా ముందుగాఇళ్ల స్థలం ఉన్న అర్హులైన పేదలకు ఇల్లు కట్టుకునేందుకుగాను 5 లక్షల రూపాయలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

# మాజీ జెడ్పీటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన పొదెం వీరయ్య



తాడ్వాయి, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మాజీ జెడ్పిటిసి రామసహాం శ్రీనివాస్ రెడ్డి ఇతర గుండెపోటుతో గత రెండు రోజుల క్రితం శనివారం వరంగల్ ములుగు రోడ్డులోని అజార హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న విషయం విధితమే. సోమవారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య సోమవారం అజరా హాస్పటల్ కు వచ్చి సందర్శించి, అనారోగ్యంతో వైద్యం పొందుతున్న రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల తో మాట్లాడారు. శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉ పాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్, అర్రెం కృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య తదితరులు ఉ న్నారు.

# రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు



**ఏ కమలాకర్ ఎస్ ఐ పసర పోలీస్ స్టేషన్**

గోవిందరావుపేట : తప్పుడు మార్గంలో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అని పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఏ కమలాకర్ అన్నారు. సోమవారం మండలంలోని మండలంలోని కోటగడ్డ క్రాస్ వద్ద పసర ఎస్ఐ కమలాకర్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వాహనాలను సరియైన మార్గంలో నడపాలని తప్పుడు మార్గంలో వాహనాలను నడపరాదని వాహనదారులకు సూచించారు. తప్పుడు మార్గంలో వాహనాలను నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, అందువలన ప్రజలందరూ సరైన సక్రమమైన మార్గంలో నడిపి ప్రమాదాలను నివారించాలని అన్నారు. ఎవరైనా వాహనదారులు తప్పుడు మార్గంలో వాహనాలు నడిపితే ఎవరైనా ఎంతటి వారైనా వారిపై చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పలువురు వాహనదారులకు నిబంధనల గురించి వివరించారు.

# గ్రామాల్లో తాగునీటి కటకట..

**– నిలిసిన మిషన్ భగీరథ నీరు**

**– ఆందోళనలో ప్రజలు**

మల్హర్ రావు: గత నాలుగైదు రోజులుగా కాటారం డివిజన్ లో మల్హర్, మహాముత్తారం, మహాదేవపూర్,మహాముత్తారం, పలివేల మండలాల్లోని పలు గ్రామాల్లో తాగునీటి నీటి సరఫరా నిలిసిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురివుతున్నారు. కాటారం మండలంలోని పోతులాయి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న క్రమంలో మిషన్ భగీరథ పైప్ లైన్ తొలగించడంతో నీటి సరఫరా నిలిసిపోయినట్లుగా తెలుస్తోంది. దీంతో మండలంలోని ఇప్పలపల్లి,తాడిచెర్ల గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ప్రజలు వ్యవసాయ బోర్ బావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా ఇంట్ర, గ్రిడ్ అధికారులు స్పందించి పైప్ లైన్ మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్హెచ్ఆర్సి మూడు మండలాల సమావేశం విజయవంతం

**– హాజరైన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**– జిల్లా సంయుక్త కార్యదర్శిగా వెన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి**
**– మహాముత్తారం, కాటారం, మలహర్ మండలాల అధ్యక్షుల నియామకం**





కాటారం, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం, కాటారం, మలహర్ మండలాల నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమకున్న బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించడం అనేది సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు. నవ సమాజ నిర్మాణంలో మా సంస్థ చేస్తున్న కార్యచరణలో విద్యావంతులు, మేధావులు, అన్ని రంగాల ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ నీతి నిజాయితీతో కూడిన సమాజ అభివృద్ధి కోసం తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలు మండల కమిటీలను ప్రకటించారు.

జిల్లా సంయుక్త కార్యదర్శిగా: విన్నపరెడ్డి కార్తీక్ రెడ్డి
మహా ముత్తారం మండల అధ్యక్షులుగా: వంగాల శ్రీనివాసచారి
కాటారం మండల కమిటీ అధ్యక్షులుగా: మంత్రి సునీల్ ప్రధాన కార్యదర్శిగా పసుల కృష్ణ, ఉపాధ్యక్షులుగా గాలి సమ్మయ్య, కట్టేకోళ్ల పర్వతాలు, అధికార ప్రతినిధిగా గౌని సుధాకర్ గౌడ్
మలహర్ మండల కమిటీ అధ్యక్షులుగా: వేల్పుల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా తెప్పల రజిత, ఉపాధ్యక్షులుగా బొమ్మల సాయి కృష్ణ, వేల్పుల వెంకటేష్ అధికార ప్రతినిధిగా గంగాధరి సమ్మయ్య గౌడ్ తదితరులకు నియామక పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది ఎం రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలపాక నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు స్వామి యాదవ్, సామాజిక ఉద్యమకారులు విజయగిరి సమ్మయ్య, నిడిగొండ మైనర్ బాబు తదితరులు పాల్గొని నూతనంగా బాధ్యతలు తీసుకున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కార్యదర్శి వెన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి, మహా ముత్తారం, కాటారం, మలహర్ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాసచారి, మంత్రి సునీల్, వేల్పుల మహేందర్ మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మాకిచ్చిన ఈ అవకాశాన్ని నీతి, నిజాయితీతో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరియు సంస్థ బలోపేతం కోసం జిల్లా, రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. మాపై నమ్మకంతో ఈ పదవులు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పథకాల అమలుపై గ్రామస్థాయి పర్యటన ఉద్యోగులకు ఉపయోగం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారులు ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామస్థాయి పర్యటన ఉద్యోగ జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

జిల్లాకు 10 రోజుల పర్యటకు విచ్చేసిన ఆరుగురు సభ్యులు గల కేంద్ర సెక్షన్ అధికారుల బృందం కాటారం, రేగొండ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, పార్కులు, డంపింగ్ యార్డులు తదితర పథకాలను పరిశీలించామని తెలిపారు. పర్యటన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత గత నెల 26 వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు అధికారులు జిల్లాలోని కాటారం మండలంలోని గంగారం, నస్తూరు పల్లి, రేగొండ మండలంలోని రంగయ్య పల్లి, నారాయణపూర్ గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయి పర్యటనలో గమనించిన అంశాలు, పర్యటన ఎలా ఉంది, ఏమేమి అంశాలు గమనించారని అడిగి తెలుసుకుని వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజిబివి పాఠశాల్లో విద్యార్థులతో భోజనం చేశామని బావుందని తెలిపారు. మారుమూల గ్రామలున్న మన జిల్లాలో కేంద్ర అధికారుల బృందం పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం జరిగిందని తెలిపారు. 72 శాతం అటవీ భూములున్న ఈ జిల్లాలో పంటల సాగు, ప్రభుత్వ పథకాలపై పరిశీలనపై అవగాహన పొందడం ఉద్యోగి భావి జీవితానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం జిల్లాకు పర్యటనకు రావడం చాలా సంతోషమని తెలిపారు. డంపింగ్ యార్డులు గ్రామాలకు దూరంగా ఉన్నాయని, దాని వల్ల వ్యర్థాలు సేకరణలు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని గమనించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి లభించని కారణంగా గ్రామాలకు దూరంగా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాల్సి వచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారుల బృందానికి బెస్ట్ విషెస్ తెలిపారు. జిల్లా పర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే అవకాశం కలిగిందని, జిల్లా యంత్రాంగం సహకారం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రజలు పథకాల గురించి తెలిపారని అధికారుల బృందం తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి , వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి లు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు 10,011 కాగా 9,347 దరఖాస్తులను పరిష్కరించడమైనదని, ఈ రోజు జరిగిన ప్రజావాణి దరఖాస్తులో కలిపి 772 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 108 దరఖాస్తులు వచ్చాయని ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 53 దరఖాస్తులు రాగా, జిల్లా కలెక్టరేట్ సూపర్డెంట్ 6, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 5, పోలీస్ శాఖ 2, జిల్లా విద్యాశాఖ 4, జిల్లా, వ్యవసాయశాఖ 1, జిడబ్ల్యూసి 8, రీజనల్ కోఆర్డినేటర్స్ 1, జిల్లా ఉపాధి శాఖ 2, డిస్ట్రిక్ సివిల్ సప్లై 3, డిఆర్డిఓ 17, లీడ్ బ్యాంకు మేనేజర్ 2, జిల్లా పంచాయతీ శాఖ 2, బీసీ సంక్షేమ శాఖ 1, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ 1 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఇన్స్పెక్టర్ ను తొలగించాలి


**ప్రజావానిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి**



హనుమకొండ, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ప్రజల ఆరోగ్యాలను నాశనం చేస్తూ ప్రజలు తినే ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు హనుమకొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ, అండ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన, పట్టించుకోవడంలేదని, వారికి అండగా నిలబడుతూ వత్తాసు పలికే విధంగా వ్యవరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అండ్ కంట్రోల్ ఇన్స్ స్పెక్టర్ పై చర్యలు తీసుకోని, బదిలీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. హనుమకొండ నగరంలో హెూటల్, బిర్యాని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. సీట్ హౌస్ ల వద్ద స్వీట్ తయారు చేసేవారు చేతులకు బ్లౌజులు పెట్టుకోవడం లేదని, రెండు చేతులతో లడ్డూలను తయారు చేస్తున్నారని, తయారుచేసిన స్వీట్ పై ఈగలు వాలడం దుమ్ము పడటం, వాటిలో బ్యాక్టీరియా చేరడం జరుగుతుంది, బాగా మరిగించిన ఆయిల్ లోనే సమోసాలు, పకోడీ,మిర్చీలు, కాల్చడం, మరిగించిన నూనెను మళ్లీ తెల్లారి వాడటం జరుతుంది. ఇష్టానుసారంగా రేట్లు పెంచి అమ్ముతున్నారు. రోడ్లమీద జిలేబిలు తయారు అదే పద్ధతిలో జరుగుతుంది. నాలాల పక్కన మీద స్వీట్ హౌస్ నిర్వహణ చేయడం వల్ల అందులో ఉన్న దుర్గంధము ఈగలు దోమలు వాటి మీద చేరుతున్నాయి, బేకరీలలో నిలువ ఉంచిన పదార్థాలను కుళ్ళి పోయిన వాటిని అమ్ముతున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనెను వాడుతూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారు, చికెన్,మటన్ సెంటర్లలో మిగిలిన వాటిని తక్కువ ధరకు బిర్యాని సెంటర్లకు పంపించడం వాటిని వండి ప్రజలకు పెడుతున్నారు. నగరంలోని ప్రజల ప్రాణలతో చెలగాటమాడుతున్న బిర్యాని, ఫాస్ట్ ఫుడ్, స్వీట్ హౌస్, బేకరీ లను తనిఖీలు నిర్వహించి, చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హనుమకొండ జిల్లా ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా విజయోత్సవాలను పండుగ వాతావరణంలా నిర్వహించాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



పరకాల, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలను పండుగ వాతావరణం కల్పించేలా నిర్వహించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మరియు దామెర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఫ్లెక్సీ ల రూపంలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని, ర్యాలీలు నిర్వహించాలని కార్యకర్తలను సూచించారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్, బీజేపీ నాయకుల విమర్శలను తిప్పి కొట్టాలని సూచించారు.



# కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం



హనుమకొండ జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో వినతులను అందించగా జిల్లా ఆదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 129 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీఓ ఎం.శ్రీనివాస్, పరకాల ఆర్డీఓ నారాయణ సంబంధిత శాఖల జిల్లా ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 4న పెద్దపల్లిలో సిఎం సభ

**యువ వికాసం' పై సి.ఎస్ సమీక్ష**



జనగామ జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 4 వ తేదీన పెద్ద పల్లిలో నిర్వహించే యువ వికాసం సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై దాదాపు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందచేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. పెద్ద పల్లిలో డిసెంబర్ 4 వ తేదీన తలపెట్టిన ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లపై నేడు సంబంధిత అధికారులు, జిలా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా విజయోత్స వాలలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువత కై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్ IV తోపాటు ఎంపికైన సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు. ఈ సభలోనే స్కిల్ యూనివర్సిటీలో బాగస్వామ్యమయ్యే 7 ఏజెన్సీలతో ఒప్పంద పత్రాలను సంతకం,, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ప్రారంభోత్సవం, సి.ఎం కప్ ప్రారంభం లతో పాటు వందలాది కోట్ల రూపాయల విలువైన అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభి స్తారని వెల్లడించారు. వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశా లను తెలియచేసే దాదాపు పలు స్టాళ్లను ఈ సభా వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సభకు హాజరయ్యే వారికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. బస్సుల్లో వచ్చే వారు మధ్యాహ్నం రెండున్నర వరకల్లా వేదిక వద్దకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఎన్టీఆర్ మార్గ్ లో ఆరోగ్య ఉత్సవాలు

**సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ లో ఆరోగ్య ఉత్సవాలు ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. వైద్య ఆరోగ్య శాఖ బలోపేతం అయితేనే రాష్ట్రం బాగుంటుందని అత్యధికంగా డాక్టర్లను అందించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే వైద్య ఆరోగ్యశాఖలో ఒక ఏడాదిలోనే 14వేల నియామకాలు చేపట్టామని దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డ్ అని అన్నారు. 75 ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రేంజ్ లో నియామకాలు జరగలేదని అన్నారు సీఎం రేవంత్. శాఖలపై మంత్రులకు పట్టు ఉంటేనే సమర్థవంతంగా పనిచేయగలరని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఎడ్యుకేషన్ పరంగా ఇంజినీర్ అయినప్పటికీ బై నేచర్ ఆయన ఒక డాక్టర్ లాంటివారని అన్నారు. అందుకే ఈ శాఖలోని సమస్యలను త్వరగా గుర్తించి పట్టుబట్టి తనతో సంతకాలు చేయించుకున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో యువత నినదించింది ఉద్యోగాల కోసమేనని సబ్బండ వర్గాలు రోడ్లపైకి వస్తేనే తెలంగాణ వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చెల్లిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేపర్ లీకులు, పరీక్షల వాయిదాలే నడిచాయని అన్నారు. దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 55వేల నియామకాలు చేపట్టిన రాష్ట్రం లేదని అన్నారు. 213 అంబులెన్స్ లను ప్రారంభించామని 7వేల 750 మంది నర్సులకు నియామక పత్రాలిచ్చామని అన్నారు. పారా మెడికల్ సిబ్బందితో ఈ నియామకం మొదలైందని 6 వేల 496 ఖాళీల భర్తీకి ఇప్పటికే పరీక్షలు నిర్వహించామని అన్నారు సీఎం రేవంత్.

# ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## – జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, జనగామ ఆర్డీఓ గోపీరాం, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నలతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (24) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారు లకు సూచించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులలోని కొన్నింటి వివరాలు కొత్తపల్లి గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన పెంట ఆంజనేయులు రెవెన్యూ శాఖకు సంబంధించి ధరణిలో భూమి తక్కువగా నమోదు అయినందున తనకు రావలసిన 15 గంటల భూమిని పహానీలో నమోదు చేయుట కొరకు దరఖాస్తు చేసుకున్నారు. విసునూరు గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన ఒగ్గు సోమలింగం తన భూమికి సంబంధించి దొంగ పాస్ బుక్ తయారు చేసినందున దానిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసియున్నారు. రేగడితండా గ్రామం, జాఫర్గడ్ మండలానికి చెందిన భూక్య హుస్సేన్ రుణ మాఫీ గురించి అర్జీ ద్వారా కోరారు. కొడవటూర్ గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన మేక గణేష్, తన భూమి కొనుగోలు చేసినా ఇప్పటివరకు కొనుగోలు కు సంబందించిన రూ. 53 లక్షల 50 వేలు ఇవ్వకుండా మోసం చేసిన జనగామకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకొనుట కొరకు వినతిపత్రం సమర్పించనైనది. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డిపిఓ స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 121 మంది గ్రూప్ - 4 అభ్యర్థులకు నియామకపత్రాల అందజేత

## అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుంచి గ్రూప్ – 4 కు (121) మంది జూనియర్ అసిస్టెంట్ లుగా ఎంపికైనందున, వారికి ఈ నెల 4న పెద్దపల్లి జిల్లాలో నిర్వహించే భారీ బహిరంగ సభలో యువ వికాసం పథకంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని, అందుకోసం మూడు బస్సుల్లో వారిని తరలించనున్నట్లు, అందుకు తగిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**సీఎం కప్ ను విజయవంతంగా నిర్వహించాలి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ ను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఈ నెల 7, 8వ తేదీల్లో గ్రామ పంచాయతీల్లో, 10 నుంచి 12వ తేదీల్లో మండలాల్లో, 7 నుంచి 9 మునిసిపాలిటీలో, 16 నుంచి 21వ తేదీల్లో జిల్లా స్థాయిలో, 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అథ్లెటిక్స్ లో రన్నింగ్, షార్ట్ పుట్, లాంగ్ జంప్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రోలో జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ కేటగిరీల వారీగా, వాలీ బాల్, ఫుట్ బాల్, కో కో, కబడ్డీలో మహిళలు, పురుషుల విభాగాల వారీగా నిర్వహించనున్నట్లు వివరించారు. అదే విధంగా గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా ఛైర్మన్ గా గ్రామ పంచాయతీ కార్యదర్శి, హెడ్ మాస్టర్ మెంబర్ కన్వీనర్ గా, పిఈటి, సీనియర్ ఆటగాడు, వీఏలు సభ్యులుగా వ్యవహరిస్తారని, మండల స్థాయిలో ఛైర్మన్ గా మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ మెంబర్ కన్వీనర్ గా, తహసీల్దార్, ఎంఈఓ, ఎస్ఐ సభ్యులుగా ఉంటారని, మున్సిపాలిటీలో ఛైర్మన్ గా మునిసిపల్ ఛైర్మన్, మునిసిపల్ కమిషనర్ మెంబర్ కన్వీనర్ గా, తహసిల్దార్, ఎస్ఐ, ఎంఈఓ సభ్యులుగా ఉన్నారన్నారు. ఈ క్రమంలో రేపు మధ్యాహ్నం మండల స్థాయిలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించాలని, సీఎం కప్ ను నిర్వహించేందుకు షెడ్యూల్, సమయం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, మెడికల్ సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని ఆయా సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని అధికారులను, తహసిల్దార్ లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల పోస్టర్లను అదనపు కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపిరామ్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఇల్లందు నియోజకవర్గ, టేకులపల్లిమండలం లో రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం 15.38 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టానున్న పలు బిటీ రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు.మొదటగా సింగ్య తండా నుండి గొల్లగూడెం వెళ్ళు 2.2 కిలోమీటర్ల రహదారి, ఎర్రాయి గూడెం గ్రామం నుండి చింతలకట్ట గ్రామం వరకు రహదారి, దాసు తండా నుండి ఎర్రబోడు వరకు 3.8 కి.మీ రహదారి పనులకు, బొడ్డుగూడెం పంచాయతీ రోడ్డు నుండి బంగారం పల్లి వయా బర్లగూడెం వరకు నాలుగు కిలో మీటర్ల రహదారి, పెద్ద చర్లపల్లి గ్రామం వరకు మరియు గంగారం నుండి ఉలవచిలక గ్రామం వరకు నిర్మించనున్న ఎస్ టి ఎస్ టి ఎఫ్ నిధులు 15.38 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు. రానున్న పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడతామన్నారు. అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా స్థలం ఉండి ఇంటినిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. టేకులపల్లి మండలం గంగారం గ్రామంలో వున్న ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్నిమంత్రి ఆకస్మికంగా తనిఖీ. ఈ తనిఖీలో భాగంగా మంత్రి వసతి గృహంలో వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నారా లేదా అని అడిగారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు బెడ్లు ఉన్నాయా, వారికి చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు తెచ్చిన దరఖాస్తులను మంత్రి స్వీకరించి దరఖాస్తుల పరిష్కారా నికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టేకులపల్లి తాసిల్దారు భవానిని ఆదేశించారు. ఈ పర్యటనలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లెనినా, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, నళిని, జిల్లా అధికారులు మరియు మరియు ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చెల్వాక ఎన్‌కౌంటర్ బూటకమని ఆరోపణలు

## రాష్ట్ర పౌరహక్కుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం – తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన పౌరహక్కుల సంఘం



హైదరాబాద్, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఆదివారం (డిసెంబర్ 1) ఉదయం 6.15 గంటల సమయంలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్వాక సమీప పొలకమ్మ వాగు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు- గ్రేహౌండ్స్ బలగాల మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మరణించినట్లు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ప్రకటించారు. మృతుల్లో తెలంగాణకు చెందిన ఒక మావోయిస్టు ఉండగా మిగతా ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన తెలిపారు. అయితే, చెల్వాక ఎన్‌కౌంటర్‌పై పోలీసులు, రేవంత్ ప్రభుత్వంపై తెలంగాణ రాష్ట్ర పౌరహక్కుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెల్వాక ఎన్‌కౌంటర్ బూటకమని ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. పౌరహక్కుల సంఘం పిటీషన్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదించారు. భోజనంలో మత్తు పదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, ఆ తర్వాత చిత్ర హింసలకు గురిచేసి ప్రాణాలు తీసినట్లు తెలిపారు. మృతదేహాలను కనీసం కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం కోసం తరలించారన్న న్యాయవాది ఎన్‌హెచ్‌ఆర్‌సీ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కోర్టు ఎదుట తమ వాదనలు వినిపించారు. అయితే, అడవిలో పోలీసుల భద్రత దృష్ట్యా మృతదేహాలను వెంటనే ములుగు ఆస్పత్రికి తరలించామని ప్రభుత్వ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పోస్టుమార్టం జరిగిందని, ఈ ప్రక్రియను మొత్తం వీడియో తీశామని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు మృతదేహాలను రేపటి వరకు భద్ర పర్చాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఆ భద్రపరిచిన మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈరోజుకి వాయిదా వేసింది.

# ఎస్సైని కలిసిన నూతన కానిస్టేబుళ్లు




గరిడేపల్లి, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ ఎస్సై చలికంటి నరేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.2024 బ్యాచ్ కు చెందిన 5గురు కానిస్టే బుళ్లు, 3 గురు మహిళా కానిస్టేబుల్ మొత్తం 8 మంది గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ పోలీస్ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని, ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని కానిస్టేబుల్ లకు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ మంచి ప్రజలకు డ్రగ్స్ మత్తు పానీయాలు ట్రాఫిక్ నియంత్రణ ప్రజలకు అవగాహన కల్పించాలి ప్రజల మధ్య మంచి పేరు సంపాదించాలన్నారు. బాధ్యతలు నిర్వహించే క్రమంలో తమ సహకారం ఖచ్చితంగా ఉంటుందని ఎస్సై తెలియజేశారు.

# ఆత్మహత్యకు యత్నించిన రైతు పరామర్శించిన మాజీ మంత్రి

## కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రక్షణ లేదు

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఎదుట్లకు చెందిన నరెడ్ల. సాయిరెడ్డి అనే వ్యక్తి ఈ పాలనలో నాకు న్యాయం జరగడం లేదని దాయాదులు తన భూమి ఆక్రమించి ఇబ్బందులకు గురిచేయడం వల్ల ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా తనకు న్యాయం జరగడం లేదని తీవ్ర ఆవేదన చెంది ప్రజావాణిలో కలెక్టర్ ఎదురుగా మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాస్పిటల్ కు వెళ్లి సాయి రెడ్డిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని ఓదార్చారు.వైద్యులను అతని ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు కరువైనాయని ఒకవైపు రైతు పండుగ సంబరాలు జరుగుతుంటే మరోవైపు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.సాయిరెడ్డి న్యాయం కోసం పలుమార్లు పోలీసుల చుట్టూ తిరిగిన అధికార పార్టీ వారి ఒత్తిడులకు గురై పోలీసులు తనకు న్యాయం చేయకపోగా వేధించడం వల్ల,రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల భూమి పట్టా ఉన్నా సాగు చేయకుండా దాయాదులు దౌర్జన్యం చేయడం వల్ల విసిగి వేసారి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు అని ఇది దురదృష్టకరం అని అన్నారు. అధికారులు అధికార పార్టీ ఆదేశాలు రాష్ట్రపతి హుకూం లాగా పనిచేస్తున్నారని సివిల్ పంచాయితీలలో పోలీసులు కలగజేసు కోవడం వంటి చర్యలకు పాల్పడకుండా చట్టపరిదిలో పనిచేయాలని అన్నారు.జిల్లా మంత్రి కృష్ణారావు సొంత గ్రామములో వేలాది క్వింటాల ధాన్యం మాయమైతే దిక్కులేదని అదేవిధంగా లక్షిమిపల్లిలో శ్రీధర్ రెడ్డి హత్య జరిగితే నేటికీ దోషులను పట్టుకోలేదు కానీ సోషల్ మీడియాలో పోస్టులు పెడితే పోలీస్ స్టేషన్ కు పిలిపించి వేధించడం వంటి చర్యలకు మంత్రి చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఊరి ఊరికి షాడో ఎం.ఎల్. ఎలు తయారై ప్రజలను వేధించడం వల్ల ఇటువంటి చర్యలు జరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి సాయి రెడ్డికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆసుపత్రిలోని వార్డులో తిరిగి రోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, చిట్యాల రాము, రవికుమార్, నాగేంద్రము తదితరులు పాల్గొన్నారు.

# ఐపీసీ 497 కొట్టేసిన సుప్రీం

## ఇష్టమైన బంధం నేరం కాదన్న న్యాయస్థానం

న్యూఢిల్లీ: భారత దేశంలో వైవాహిక బంధానికి మంచి గుర్తింపు ఉంది. మన బంధాన్ని ప్రపంచంలో చాలా దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. మన సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకోవడానికి విదేశీయులు భారత్‌కు వస్తున్నారు. కొందరు విదేశీయులు భారత్‌కు చెందిన యువతీ యువకులను ప్రేమించి పెళ్లి చేసుకుంటున్నారు. ఇక మన వివాహ బంధాలు ఎక్కువకాలం ఉంటాయని భావిస్తారు. అందుకే మన సంప్రదాయాన్ని చాలా మంది విశ్వసిస్తున్నారు. భారతీయులు కూడా ప్రేమ పెళ్లి కన్నా పెద్దలు కుదిర్చిన వివాహాలు ఎక్కువ కాలం నిలబడతాయంటారు. అయితే ఇటీవల పాశ్చాత్య పోకడతో మన యువత కూడా దారి తప్పుతోంది. పెళ్లికి ముందే ప్రేమ, దోమ, లివింగ్ టుగెదర్, డేటింగ్ అంటూ పెళ్లి తర్వాత జరగాల్సివి పెళ్లికి ముందే కానిచ్చేస్తున్నారు. దీంతో పెళ్లి తర్వాత కూడా కొందరు పాత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఇవి సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి. దాడులకు, హత్యలకు, విడాకులకు దారి తీస్తున్నాయి అయితే వివాహేతర సంబంధం విషయంలో తాజాగా సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.పెళ్లి తర్వాత వివాహిత తన ఇష్టంతో మరో పురుషుడితో శృంగారంలో పాల్గొంటే తప్పుగా పరిగణించలేమని దేశ అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. ఈమేరకు ముంబై ఖార్గార్ స్టేషన్‌లో ఏడేళ్ల క్రితం ఓ వ్యక్తిపై వితంతువు పెట్టిన రేప్ కేసుపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. అది తప్పుడు కేసని కొట్టేసింది. రిలేషన్ బాగున్నప్పుడు శృంగారంలో పాల్గొని.. విభేదాలు వచ్చాక కక్షతో రేప్ కేసులు పెట్టడం సరికాదని పేర్కొంది. ఇది మగవాళ్లకు ఆందోళన కలిగించే అంశమని జస్టిస్ బీవీ. నాగరత్న, జస్టిస్ కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం తెలిపింది. కొందరు పెళ్లి చేసుకుంటామనే ఒప్పందంతో సన్నిహితంగా ఉంటారని, కచ్చితంగా చెప్పలేమని స్పష్టం చేసింది.వివాహేతర సంబంధంపై గతంలో కూడా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భర్తకు మహిళ వ్యక్తిగత ఆస్తి కాదని, వివాహేతర బంధాన్ని నేరంగా పరిగణిస్తున్న ఐపీసీ 497ను కొట్టేసింది. 2018 సెప్టెంబర్‌లో వెలువడిన తీర్పు ప్రకారం మహిళ వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్న 497 కు కాలం చెల్లిందని అభిప్రాయపడింది. అది రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానం తెలిపింది. బ్రిటిష్ కాలం నాటిన వ్యభిచార వ్యతిరేక చట్టం మహిళలను మగవారు తమ సొంత ఆస్తిగా పరిగణించేలా ఉందని పేర్కొంది. ఇది వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే అని అభిప్రాయపడింది. ఇష్టంతో శృంగారంలో పాల్గొనడం మహిళల హక్కు అని తెలిపింది. ఆమెకు షరతులు విధించలేమని స్పష్టం చేసింది. వివాహేతర బంధం నేరం కాకపోయినా నైతికంగా తప్పు. దీనిని కారణంగా చూపి విడాకులు తీసుకోవచ్చు అని కూడా ధర్మాసనం తెలిపింది.

# సర్వారం పిఎసిఎస్ పాత పాలక మండలి కొనసాగించాలని కోర్టు ఆదేశాలు

గరిడేపల్లి, డిసెంబర్ 02 (తీన్మార్ న్యూస్): గత నెల ఎనిమిదో తేదీన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం పిఎసిఎస్ కి సంబంధించి మెజారిటీ సభ్యుల రాజీనామాలతో పాలకమండలిని రద్దు చేస్తూ సూర్యాపేట డి సి ఓ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అట్టి ఆదేశాలను సవాల్ చేస్తూ సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబి రెడ్డి అలాగే మరొక నలుగురు డైరెక్టర్లు తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ నెం.32648 Of 2024 ను దాఖలు చేయడం జరిగింది. విచారించిన న్యాయస్థానం తెలంగాణ కోఆపరేటివ్ సొసైటీ చట్టం 1964 సెక్షన్ 23 ప్రకారం పిటిషన్ దారులకు తదుపరి ఎన్నికలు నిర్వహించేంతవరకు పాత పాలకమండలి సభ్యులను కొనసాగింప వలసిందిగా తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ రిజిస్టర్ కు దరఖాస్తు చేయవలసిందిగా పిటిషన్ దారులను ఆదేశిస్తూ ఇట్టి కేసు విచారణను సోమవారం అనగా 02-12-2024 తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ముగించడం జరిగింది.

# విద్యా సంస్థలు నడపడం చేతకాకపోతే మాకు అప్పగించు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురుకుల బాట
- శేరిగూడ సాంఘిక, కేజీబీవీ సందర్శన
- అనుమతి లేకుండా హాస్టల్‌లోకి ప్రవేశించారంటూ
- ఆర్ఎస్‌పై శేరిగూడ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు



రంగారెడ్డి: విద్యా సంస్థలు నడపడం చేతకాకపోతే తమకు ఆ శాఖలు అప్పగిం చాలని ముఖ్యమంత్రికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. బీఆర్ఎస్ గురుకుల బాటలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ సాంఘిక సంక్షేమ గురుకులం, వినోబానగర్‌లోని కస్తూర్బా గాంధీ వసతి గృహాలను బీఆర్ఎస్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పలు సమస్యలను బీఆర్ఎస్ బృందం దృష్టికి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలను సందర్శిస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ గురుకులం, కస్తూర్బా గాంధీ హాస్టల్లో సందర్శించామని తెలిపారు. దీన్ని కూడా అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. గురుకులాలను సందర్శిస్తే అరెస్టులు చేయడం దారుణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే గురుకులాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఇప్పుడు అనేక సమస్యలతో గురుకులాలు కొట్టుమిట్టడుతున్నా%యి%ని, ముఖ్యంగా విద్యార్థులకు ఆడుకోవడానికి మైదానం, కనీస అవసరాలైన దుస్తులు, షూ, బెడ్ షీట్స్ ఇప్పటివి అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, కమిటీ సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయగౌడ్, వాసుదేవరెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మెన్ భరత్‌కుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజకుమార్, మాజీ ఎంపీపీ కృపేష్, నాయకులు జర్కోని రాజు, ప్రవీణ్‌కుమార్, టిల్లు, కరుణాకర్, తదితరులున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రయివేట్ వ్యక్తులు హాస్టల్లోకి ప్రవేశించారంటూ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేశారు. శేరిగూడలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ప్రశాంతంగా చదువుతున్న విద్యార్థులకు, డ్యూటీలో ఉన్న టీచర్లకు అంతరాయం కలిగిస్తూ బీఆర్ఎస్ బృందం హాస్టల్‌లోకి ప్రవేశించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు కాంపౌండ్ గోడ లేకపోవడంతో, ప్రజలు సులభంగా క్యాంపస్‌లోకి ప్రవేశించారని, విద్యార్థుల నుంచి వ చ్చిన ప్రతి స్పందనలను హైలైట్ చేస్తూ ప్రస్తుత పరిపాలనకు వ్యతిరేకంగా మాట్లాడమని విద్యార్థులను ప్రేరేపించడానికి ప్రయత్నించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# రేవంత్ ఇచ్చిన ఏడో గ్యారంటీని అమలు చేయాలి

- ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఎర్రజెండా చూస్తూ ఊరుకోదు
- సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా మహాసభల ముగింపులో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



సూర్యాపేట: సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజలకు స్వేచ్ఛ ఇస్తానని చెప్పిన ఏడో గ్యారంటీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్ (మల్లు స్వరాజ్యంనగర్, ఉప్పలకాంతారెడ్డి ప్రాంగణంలో)లో జరుగుతున్న సూర్యాపేట జిల్లా మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో స్వేచ్ఛ ఉంటుందని, సచివాలయానికి, ప్రజా భవన్‌కు ఉన్న గేట్లను తొలగించానని చెప్పినప్పటికీ ఆచరణలో అమలు కాలేదని, పైగా కేసీఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అవలంబిస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అక్రమంగా అరెస్టు చేస్తూ వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఆరు గ్యారంటీలు మాత్రం పూర్తిగా అమల్లోకి రాలేదని ఆరోపించారు. రైతాంగానికి రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12,000, మహిళలకు రూ.2500, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. హామీల అమలుకు బలమైన పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నదని విమర్శించారు. అంబానీ, అదానీలకు రాయితీలు ఇస్తూ పేదలపై అనేక భారాలు మోపుతున్నారని అన్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. బీజేపీ దేశంలో మతాలు, కులాల మధ్యన చిచ్చుపెడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని విమర్శించారు. ప్రజలపై ధరల భారం పెరిగిందన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, లైంగిక వేధింపులను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన తిండి లేక మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్య, వైద్యం ఉచితంగా అందించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ మహాసభల్లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'స్వగృహ' వేలం 'వర్రీ'

- 17 ఏండ్లుగా పలుమార్లు టెండర్లకు పిలుపు
- ధర భారీగా ఉండటంతో ముందుకు రాని కాంట్రాక్టర్లు
- ఈసారైనా ప్రభుత్వ ప్రయత్నం ఫలించేనా..?
- జిల్లాలో వృధాగా రూ.250 కోట్ల భవనాలు, స్థలాలు



ఖమ్మం: ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు 2007లో అప్పటి ప్రభుత్వం రాజీవ్ స్వగృహ పథకాన్ని ప్రవేశపెట్టింది. రూ.కోట్ల విలువచేసే అపార్ట్‌మెంట్‌లను నిర్మించింది. కానీ అవి అప్పటినుంచి వృధాగానే ఉంటున్నాయి. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ.వేల కోట్ల విలువ చేసే రాజీవ్ స్వగృహ ఇండ్లు, భూములు వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలుమార్లు టెండర్లు పిలిచినా దాఖలుకు ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. రూ.250 కోట్లకు పైగా విలువైన భవనాలు, భూములు వృధాగా ఉండటంతో ప్రభుత్వం వీటిని విక్రయించి సొమ్ము చేసుకోవాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా వృధాప్రయాసే అవుతోంది. స్వగృహ సముదాయాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. వేలం వేసేందుకు నిర్ణయించినా ధర నిర్ణయంపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. గతం కన్నా ప్రస్తుత మార్కెట్ ధరలు పెరిగిన దృష్ట్యా చదరపు అడుగు ధర రూ.3వేల పైనే ఉండే అవకాశాలు ఉన్నాయి. సుమారు 7,60,104 చదరపు అడుగుల్లో ఇండ్ల సముదాయం విస్తరించి ఉంది. ప్రభుత్వానికి రూ.250 కోట్లకుపైగా ఆదాయం సమకూరనుంది. రెండో దశ నిర్మాణం కోసం కేటాయించిన సుమారు ఏడెకరాల ఖాళీ స్థలాన్ని వేలం వేస్తే అదనంగా రూ. 20-30 కోట్ల ఆదాయం లభిస్తుంది. టెండర్ల దాఖలు పైనే అనుమానాలు ఉన్నాయి. రాజీవ్ స్వగృహ ఇండ్ల సముదాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పలుమార్లు యత్నించినా విఫలమైంది. 2022 మార్చి 24 నాటికి దీన్ని వేలం వేసేందుకు జలజ టౌన్‌షిప్ పేరు మార్చి జీహెచ్ఎంసీకి అప్పగించింది. చదరపు గజానికి రూ. 1500 నుంచి రూ. 2వేలు ధర నిర్ణయించి వేలం నిర్వహించగా ఎవరూ ముందుకు రాలేదు. ఇండ్ల వారీగా కాకుండా బ్లాకుల వారీగా విక్రయించేందుకు చేసిన ప్రయత్నాలూ విఫలమయ్యాయి. ఆ తర్వాత 2023లో మరోసారి విక్రయించేందుకు వేలం నిర్వహించాలనుకుంది. కానీ ఆ నిర్ణయాన్నీ ఉపసంహరించుకుంది.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి




కురవి: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని మహబూబ్ అలీ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) 5వ జిల్లా మహాసభల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసిన ఘనత యూటీఎఫ్‌దేనని అన్నారు. ఎమ్మెల్సీగా.. మండలిలో, మండలి బయట తాను చేసిన పోరాటాలను పుస్తక రూపంలో తీసుకొచ్చినట్టు చెప్పారు. తనను విమర్శించే వారికి ఈ పుస్తకమే సమాధానమని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా సామాజిక స్పృహతో కార్మిక, రైతాంగ, నిరుద్యోగ సమస్యలపై పలుమార్లు శాసనమండలిలో మాట్లాడినట్టు తెలిపారు. తాను ఏ పక్షం కాదని, ఎల్లప్పుడూ ప్రజాపక్షం, ఉపాధ్యాయ పక్షమేనని స్పష్టంచేశారు. నాడు అధికారంలో ఉండి ఏమి చేయనివారు ఇప్పుడు మాత్రం విమర్శించడం విచిత్రంగా ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగం కాపాడబడాలంటే ఉపాధ్యాయ గొంతుకగా ప్రాతినిధ్యం అవసరమని, అందుకు తనను మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో బిల్లులన్నీ విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంకా అమలుకాలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటివరకు రద్దు చేయలేదని ఆరోపించారు. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మద్దతు ఇచ్చిన వారే నేడు పట్టించుకోకుండా దాటివేత ధోరణిని అవలంబిస్తున్నారన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ కల్పిస్తూ సూపర్వైజరీ పోస్టుల నియామకం చేయాలని అన్నారు. డిప్యూటీ డీఈవో, ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శులు మల్లారెడ్డి, సోమశేఖర్, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ అవారి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకుబ్, కార్యదర్శులు నామ వెంకటేశ్వర్లు, నందిగామ జనార్ధన చారి, మంజుల, హరినాయక్, మంగయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ వివేక్ ఉపాధ్యక్షులు రమేష్, స్వప్న, సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనం గర్జిస్తే.. ఢిల్లీ పీఠం కదలాలి

- పార్లమెంట్లో చర్చ జరగాలి
- వెనకడుగు వేస్తే ముప్పు తప్పదు
- వర్గీకరణ.. ఐక్యతను దెబ్బతీసే కుట్ర
- ఈ పోరాటం, జోష్ ఇక ఆగొద్దు
- ఇక దేశవ్యాప్త ఉద్యమం తప్పదు : మాలల 'సింహ గర్జన'లో ఎక్తా అంబేద్కర్ జాతీయ నేత చిరాగ్ పాశ్వాన్




హైదరాబాద్: మనం గర్జిస్తే ఢిల్లీ పీఠం కదలాలనీ, ప్రధాని సీటుకు వణుకు పుట్టాలని ఏక్తా అంబేద్కర్ జాతీయ నేత బాదానాథ్ పాశ్వాన్ అన్నారు. మాలల సంఖ్య ఎంత ఉందో ముందు తేల్చాలని అన్నారు. అవేవీ చూడకుండా ఎస్సీ వర్గీకరణ చేస్తారని ప్రశ్నించారు. ఈ సభ మాల సామాజిక వర్గంలో జోష్ నింపుతుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'మాలల సింహ గర్జన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిర్ణయంపై మాల అడ్డుకుంటారనే విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలిసిపోయిందన్నారు. ఇదే స్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిస్తే. ఈ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. పార్లమెంట్‌లో మాలల గురించి చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా పోరాటాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. బహుజన దళితుల కోసం పోరాటం చేస్తున్నామని, తెలంగాణ, ఏపీలో కాదు. ఢిల్లీలో చర్చ జరగాలన్నారు. దిశగా కార్యాచరణ అమలు చేయాలని మాల సామాజికవర్గం నేతలకు పిలుపునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీ వరకు మాలల పోరాటం చేరితే మోడీ కుర్చీ కదలాలని నినదించారు. మాలలు ఏకం కావడంతో మైదానం సరిపోలేదన్నారు. దేశంలోనే ఇంత మంది మాలలు ఒకే చోట చేరడం ఇక మొదటిసారి అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మైదానానికి తరలి వచ్చినట్టే ఢిల్లీకి రావాలని కోరారు. తాము అండగా ఉంటామని తెలిపారు. మాలల హక్కులను కాలరాసేలా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగానే అలాంటి మాలల పోరాటం అని స్పష్టం చేశారు. మాలల కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. దేశవ్యాప్త ఉద్యమం తప్పదనీ, అందుకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న మతోన్మాదులు, కార్పొరేట్లు

- వైవిద్యభరిత భారతానికి రాజ్యాంగమే రక్షణ : "మతోన్మాదం సవాళ్లు-రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అంశంపై సెమినార్‌లో బీవీ రాఘవులు
- జనవరిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి : పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు




మెదక్: వైవిద్య భరితమైన భారత దేశానికి రక్షణగా ఉన్న రాజ్యాంగంలో పేర్కొనబడిన ఐదు మౌలికాంశాలను నిర్వీర్యం చేసేందుకు మతోన్మాద, కార్పొరేట్ శక్తులు కుట్రలు చేస్తున్నాయని, ఆ దుష్ట శక్తుల్ని ప్రజా పోరాట శక్తితో అడ్డుకోవాల్సిన అవసరముందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జనవరిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఆదివారం "మతోన్మాదం సవాళ్లు-రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అంశంపై కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన సెమినార్‌కు ఆయన హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమైక్య వాదం, సోషలిజం అనే ఐదు మౌలికమైన హక్కుల్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యం ద్వారానే ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలు పొందుతున్న ప్రాథమిక హక్కుల్లేకుండా చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఇది శ్రామిక ప్రజలకు తీరని నష్టాన్ని చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మతం వ్యక్తిగతమైనప్పటికీ దేశంలో మతం ఆధారంగా ఓట్లు అడగడం, చట్టాలు చేయడం చూస్తున్నామన్నారు. మతం పేరిట మణిపూర్‌లో అల్లర్లు సృష్టించడం, ఇతర ప్రాంతాల్లో మసీదుల పేర గొడవలు లేపడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబ్రీ మసీదు-రామాలయం జడ్జిమెంట్ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తులు పేర్కొన్న విషయాల్ని విస్మరించి సంబాల్ పట్టణంలోని షాహి జామా మసీదు సర్వేకు కోర్టు ఆదేశించడం విస్మయానికి గురి చేస్తుందన్నారు. దాన్ని ఆసరా చేసుకుని కొందరు అల్లర్లులేపడంతో పోలీసుల కాల్పుల్లో ఐదుగురు మరణించిన సంఘటన బాధాకరమన్నారు. జైపూర్‌లోని అజ్మీర దర్గా విషయంలోనూ ఇదే తీరు ఉందన్నారు. అలాగే వేల సంవత్సరాల నుంచే మహిళలు, నిమ్నకులాలపై వివక్ష, చిన్నచూపు కొనసాగుతూ వస్తుందని తెలిపారు. శారీరక వ్యత్యాసం ఉన్నంత మాత్రాన సామాజిక వివక్ష చూపకూడదంటూ రాజ్యాంగం పేర్కొందని గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో కుల, మత, ప్రాంత, భాష, లింగ భేదాలకు తావులేదని, సామాజిక న్యాయం ప్రాధాన్యతను పేర్కొనబడిందన్నారు. ఇప్పటికీ దేశంలో మహిళలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలంటూ వివక్ష, చిన్నచూపుకు గురిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో ఫెడరల్ స్ఫూర్తి ప్రధానమైందన్నారు. కేంద్రం, రాష్ట్రాలకు పరిపాలనా అధికారాలు, హక్కుల్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. బీజేపీ పాలనలో రాష్ట్రాలకున్న అధికారాల్ని హరిస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న పరిస్థితి ఉందని ఆరోపించారు. అదానీ కేంద్ర ప్రభుత్వ సంస్థల్ని వాడుకుని రాష్ట్ర ప్రభుత్వాలను బెదిరిస్తూ దోపిడికి పాల్పడుతున్న పరిస్థితి ఉందన్నారు. సంపద, సహజవనరులన్నీ సమాజపరం చేసి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని చెప్పే సోషలిజం అనే పదాన్ని సైతం రాజ్యాంగంలోంచి తొలగించాలని కోరుతూ ఈ దేశంలో అసమానతలు కొనసాగించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు మాత్రం సోషలిజం అనేది మంచి పదమే అయినందున దాన్ని తొలగించాల్సిన అవసరంలేదంటూ ఇటీవల స్పష్టం చేయడం శుభపరిణామమన్నారు. ప్రపంచంలోకెల్లా అత్యుత్తమంగా ఉన్న భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం, మతోన్మాదాన్ని తిప్పికొట్టేందుకు శ్రామికజనమంతా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# మేడ్చల్ జిల్లాలో విద్యా కమిషన్ బృందం పర్యటన

- పలు ప్రభుత్వ హాస్టల్స్‌లోని భోజనాన్ని తనిఖీ చేసిన జ్యోత్స్న



సిటీ: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు జ్యోత్స్న పర్యటించారు. ఈ సందర్భంగా కీసరగుట్టలోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ (టీఎస్ఈఐఎస్) స్కూల్‌ను పరిశీలించారు. హాస్టల్‌లోని అల్పాహారాన్ని పరిశీలించారు. విద్య నాణ్యత, పరిశుభ్రత, భోజన వసతి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కీసరలోని జ్యోతిరావుఫూలే పాఠశాల, కుషాయిగూడలోని మైనార్టీ గురుకుల పాఠశాల, సూరారంలోని బీసీ, ఎస్సీ హాస్టల్స్‌ను పరిశీలించారు. వారి వెంట జిల్లా విద్యాధికారి ఐ.విజయకుమారి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ వినోద్ కుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్, రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# వీఆర్ఏ, వీఆర్వోల సమస్యలను పరిష్కరించండి

**– ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వినతి**

హైదరాబాద్: వీఆర్ఏ, వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. షామీర్‌పేట్ మండలం తూంకుంటలో తెలంగాణ పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో వీఆర్వోల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. వీఆర్వోలు గ్రామీణ ప్రాంతాల్లో రెవిన్యూ వ్యవస్థకు పట్టు కొమ్మలుగా సేవలందించారని గుర్తు చేశారు. గత సర్కార్ వారిని చిన్నాభిన్నం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది క్రితం రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ సర్కార్ వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థల పునరుద్ధరణకు సుముఖంగా ఉందని చెప్పారు. త్వరలో విధానపరమైన నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సింగారం రాములు, రమేష్ పాక, పూల్ సింగ్ చౌహన్, మహిళా అధ్యక్షురాలు పి. రాధ, తెలంగాణ పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు గరికె ఉపెందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**– పాలమూరు సభ చారిత్రాత్మకం : పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్: రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఏక కాకంలో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గత సర్కార్ దొడ్డు బియ్యం పేరుతో దళారీలు, మిల్లర్లకు లబ్ధిచేకూర్చితే, తమ ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ ఇచ్చి రైతులకిచ్చిన మాట నిలబెట్టుకుందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల ఊబిల్లో కూరుకుపోయిందనీ, ప్రతి నెలా రూ.6 వేల కోట్ల వడ్డీ కడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ సర్కార్ చేసిన అప్పులను గాడీలో పెడుతూనే అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నా మని గుర్తు చేశారు. వలసలకు నిలయమైన పాలమూరు ను ప్రగతి పథంలో నడిపించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నిబద్ధతతో పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు పాలమూరుకు వెచ్చిస్తామని సీఎం ప్రకటించడం పట్ల మంత్రి జూపల్లి హర్షం వ్యక్తం చేశారు. రైతు పండగ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నాయకులకు నిద్రపట్టడం లేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు రూ.లక్ష కోట్లు వెచ్చించిన గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న జూరాల, భీమా ప్రాజెక్ట్‌లకు నిధులు కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శిం చారు.కుర్చీ వేసుకుని ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తానన్న కేసీఆర్ పాలమూరుకు చుక్క నీరివ్వ లేదని ఆరోపించారు.కాంగ్రెస్ మెదలు పెట్టిన జిల్లా సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం పదేండ్లలో పూర్తి చేయలేక పోయిందని విమర్శించారు.తిమ్మిన బమ్మిని చేద్దామనే బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మేందుకు సిద్దంగా లేరని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన గంజాయి, డ్రగ్స్ ముఠా

**– వేర్వేరు ఘటనల్లో ఆరుగురు అరెస్టు, ఒకరు పరారీ**

**– వివరాలు వెల్లడించిన మాదాపూర్ డీసీపీ వినీత్**

మియాపూర్: గంజాయి తరలిస్తున్న ముఠాలోని ఇద్దరితో పాటు ఓ హౌటల్‌లో డ్రగ్స్ వినియోగిస్తున్న మరో నలుగురిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. ఈ కేసులకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. ఒడిశాలోని మాల్కన్‌గిరి జిల్లాకు చెందిన బిక్రం హిరాతోపాటు మరికొందరు ఓ ముఠాగా ఏర్పడి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్నారు. వీరు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసుకుని గచ్చిబౌలిలోని నానక్‌రామ్‌గూడలో ఓ వ్యక్తి బైక్‌పై వెళ్తూ పోలీసు చెక్ పాయింట్స్ ఉన్నాయా? లేవా? ఇతర ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అని గుర్తించి గంజాయి తరలించే బ్యాచ్‌కు సమాచారం ఇస్తారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనంతరం కారులో గంజాయిని తరలిస్తారు. కాగా, గంజాయి తరలిస్తున్నట్టు




పక్కా సమాచారం అందుకున్న రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని చందానగర్, బాలానగర్ పోలీసులు సంయుక్తంగా నిఘా పెట్టారు. నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న కారును గుర్తించిన పోలీసులు దాన్ని అడ్డుకొని కారును తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్టు గుర్తించారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కారులో తరలిస్తున్న 20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 13 డ్రై గంజాయి ప్యాకెట్లు విడిగా విడగొట్టి తరలిస్తున్నట్టు గుర్తించారు.

# కీచకుడు.. ఈ ఉపాధ్యాయుడు !

**– కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్**

**– నిడమనూరు ఆదర్శ పాఠశాలలో ఘటన : బాలికలతో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి భేటీ**

నిడమనూరు: గురువుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల కీచకుడిగా మారాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా నిడమనూరు కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో వెలుగుచూసింది. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సోషల్ టీచర్ తమను లైంగికంగా వేధిస్తున్నాడని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను తాకరాని చోట తాకుతూ ఇబ్బంది పెడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. టీచర్ నిర్వాకం గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చిన ఆ ఉపాధ్యాయున్ని వెంటనే విధుల నుంచి తొలగించాలని ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్ నిర్మలను వివరణ కోరగా, విద్యార్థినులు చెప్పిన వివరాలపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి చర్చించామని, ప్రతి ఉపాధ్యాయుడూ జాగ్రత్తలు పాటించాలని సూచించామని తెలిపారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే



జయవీర్ రెడ్డి వెంటనే పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేపించి తగిన ఆధారాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ త్రిపాఠిని ఫోన్‌లో కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయున్ని తాత్కాలికంగా విధుల నుంచి తప్పించాలని, ఆరోపణలు నిజమైనట్టు తేలితే కఠిన చర్యలకు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి హామీ మేరకు తల్లిదండ్రులు ఆందోళన విరమించారు.

# పౌరసంబంధాలు ప్రగతికి మార్గదర్శకాలు

**– మహీంద్రా యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ శశి నంజుండియా**

హైదరాబాద్: అన్నిరంగాల్లోనూ పౌరసంబంధాలు (పీఆర్) ప్రగతికి మార్గదర్శకాలుగా నిలుస్తాయని మహీంద్రా యూనివర్సిటీ డీన్ (స్కూల్ ఆఫ్ మీడియా) ప్రొఫెసర్ శశి నంజుండియా అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహా సాంకేతికత ఎంత పెరిగినా పౌరసంబంధాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గబోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల సహకారంతో పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బూట్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్గోరిథం యుగంలో పీఆర్ పాత్ర పెరిగిందని వివరించారు. పీఆర్‌కు కొత్త పేర్లను జోడిస్తున్నారే తప్ప, దాని మూలాలు మాత్రం ఎప్పటిలాగే ఉన్నాయని తెలిపారు. సమాచారాన్ని మనస్సును కదిలించే విధంగా ప్రెజెంటేషన్ చేయడం గొప్ప కళ అని చెప్పారు. సాంకేతికత పెరిగే కొద్దీ పీఆర్‌లో సవాళ్లు కూడా పెరుగుతున్నాయనీ, వాటిని అధిగమించడానికి నిరంతర అధ్యయనం, ఆసక్తి, ఆధునికత ఉండాలని సూచించారు. వోక్సెన్ యూనివర్సిటీ డీన్ (స్కూల్ ఆఫ్ లా) ప్రొఫెసర్ జోష్ డాల్రింపుల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సొంత ప్రయోజనాల కోసం నెట్‌వర్కింగ్‌పై దృష్టి పెట్టాలనీ, ప్రొఫెషనల్




నెట్‌వర్కింగ్ బాగుంటేనే భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవడం తేలిక అవుతుందని చెప్పారు. ఎన్ఎమ్‌డీసీ కార్పొరేట్ కమ్యూనికేషన్ హెడ్ జై ప్రకాష్, ఆలిండియా రేడియో ప్రోగ్రాం హెడ్ ఎస్ రమేష్, ప్రొఫెసర్ కింగ్‌స్టన్ జే, అనిందితా ముఖర్జీ సిన్హా, ముక్తాకుమార్, మృణాళ్, పీఆర్ఎస్ఐ జాతీయ న్యాయ సలహాదారు వై బాబ్జి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ ఎమ్ శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయా రంగాల్లోని ప్రముఖులు చర్చలు నిర్వహించారు.

# మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్

**విక్రయాలతోనే 12 శాతం ఆదాయం**

హైదరాబాద్: తెలంగాణలో మందు విక్రయాలు తారాస్థాయికి మించి పోయాయి. ఒకరకంగా ఏరులై పారుతుంది అనుకోవచ్చు. నగటున తొమ్మిది లీటర్ల మద్యాన్ని తెలంగాణ ప్రజలు తాగుతున్నారట. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మద్యం ద్వారా వచ్చే ఆదాయం ప్రధాన వనరుగా మారింది. రాష్ట్ర బడ్జెట్లో మద్యం ద్వారా 12 శాతం సమకూరుతోందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచం లో అమ్మే ప్రతి మూడు విస్కీ సీసాలలో? హాఫ్ బాటిల్ హైదరాబాదులో అమ్ముతున్నారంటే మామూలు విషయం కాదు. ఆరోగ్య నిపుణుల అంచనా ప్రకారం తెలంగాణలో మద్యం వినియోగం తారాస్థాయిని ఎప్పుడో దాటిపోయింది. వైద్య పరిభాషలో దీనిని మోడరేట్ రిస్క్ అంటారు. ఇదే విషయాన్ని ఇటీవల బ్రిటిష్ మెడికల్ జర్నల్ కూడా పేర్కొంది. భారీగా ఆదాయం వస్తున్నప్పటికీ.. ప్రభుత్వ ఖజానాపై ఉన్న ఒత్తిడి నేపథ్యంలో డిస్టిలరీలు, బ్రూవరీల కోసం మరోసారి ధరలు పెంచే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం ధరల నిర్ణయానికి ఒక కంపెనీ కూడా నియమించింది.. ఈ కమిటీ ఇప్పటికే ప్రభుత్వానికి ఒక నివేదిక కూడా ఇచ్చింది.. అయితే ఆ నివేదికలో దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక కంటే తెలంగాణ లోనే మందు విక్రయాలు ఎక్కువ అని తేలింది.. మందు వినియోగం మాత్రమే కాదు దాని ద్వారా వచ్చే ఆదాయంలోనూ తెలంగాణ టాప్ ప్లేస్ లో ఉంది. ప్రస్తుతం తెలంగాణ జనాభా 3.5 కోట్లు.. ఈ ఏడాది నవంబర్ నాటికి 35,589 కోట్ల రూపాయల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. వీటి ప్రకారం చూసుకుంటే తలసరి లిక్కర్ వినియోగం 9 లీటర్లుగా నమోదయింది. ఇక బీర్ల వినియోగం 10.7 లీటర్లుగా ఉంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం బ్రాండ్లు కాకుండా.. ఇతర కంపెనీల ఉత్పత్తులను విక్రయించింది. ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహించింది. ఇక ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం షాపుల విషయంలో టెండర్లు ఆహ్వానించింది. స్థానిక కంపెనీల ఉత్పత్తులను పక్కనపెట్టి, మందుబాబులు తాగే బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఖజానాకు 23 వేల 804 కోట్ల ఆదాయం వచ్చింది..ఇది కేవలం నవంబర్ నెల నాటి వరకే. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం 4.93 కోట్ల జనాభా ఉంది. ఇక్కడ తలసరిగా 6.4 లీటర్ల మద్యం వినియోగం ఉంది..జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల నిర్వహిం చిన సర్వేలో గ్రామాలలో అత్యధికంగా మద్యం వినియోగం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది.. జాతీయ తలసరి మద్యం వినియోగం 5.6% కాగా.. దేశ సగటు 9.9 శాతంగా నమోదయింది. తెలంగాణ రాష్ట్ర విషయానికొస్తే ఇది 10% ఎక్కువగా నమోదయింది. తెలంగాణలో మద్యం తాగే వారి సగటు 19 శాతం ఉంది. పట్టణాలతో పోల్చితే గ్రామాల్లో అదనంగా మూడు శాతం మద్యం తాగుతున్నారు. మద్యానికి అలవాటు పడే వారి సంఖ్య పట్టణాలలో తగ్గుముఖం పడుతుండగా.. గ్రామాలలో పెరుగుతోంది..ఇక దక్షిణాది రాష్ట్రాల విషయానికొస్తే గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ప్రకారం 45 శాతం మద్యం విక్రయాలు దక్షిణాది రాష్ట్రాలలోని సాగుతున్నాయి.. ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో మద్యం విక్రయాలు అధికంగా ఉన్నాయి. అయితే వీటిల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. మద్యం వినియో గం అధికంగా ఉండడం వల్ల లివర్ సంబంధిత వ్యాధుల బారిన పడేవారి సంఖ్య అధికమవుతోంది. ఈ బాధితులు తెలంగాణలో పెరుగుతున్నారు. లివర్ సిరోసిస్ వ్యాధి బారిన పడి.. అది అంతిమంగా కాలేయ వైఫల్యానికి దారితీస్తోంది.

# ఐలమ్మ యూనివర్సిటీని యూజీసీలో చేర్చాలి

**– మహిళా విశ్వవిద్యాలయం వద్ద విద్యార్థినుల ఆందోళన**

సుల్తాన్ బజార్: కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయాన్ని యూజీసీలో చేర్చాలని డిమాండ్ చేస్తూ విద్యార్థినులు శనివారం కళాశాల మెయిన్ గేటు వద్ద పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కోఠి మహిళా కళాశాలను తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ మహిళా యూనివర్సిటీగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంగా పేరు మార్చారని తెలిపారు. అయితే, తమకు తెలంగాణ మహిళా యూనివర్సిటీగా ఐడీ కార్డు ఇస్తున్నారని, ఇక సర్టిఫికెట్లలో ఎలా ఇస్తారో తెలియక గందరగోళంగా ఉందన్నారు. ఇంతవరకు యూజీసీలో చేర్చలేదని, తమ డిగ్రీ పూర్తి అవుతున్న నేపథ్యంలో తమకు ఏ ప్రాతిపదికన సర్టిఫికెట్ ఇస్తారని ప్రశ్నించారు. తమ భవిష్యత్ అయోమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని యూజీసీలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న వీసీ సూర్య ధనుంజరు అక్కడికి చేరుకొని విద్యార్థినులను సముదాయించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# తండ్రి ఆస్తిలో కూతుళ్లకు కూడా హక్కు ఉందా..?

హైదరాబాద్: భారత చట్టాల ప్రకారం తండ్రి ఆస్తిపై కుమార్తెకు కూడా హక్కు ఉంటుంది. భారత రాజ్యాంగంలోని హిందూ వారసత్వ చట్టం 2005 ప్రకారం, తన తండ్రి ఆస్తిలో కొడుకు ఆస్తిలో కుమార్తెకు సమాన హక్కు ఉంటుంది.కూతురు పెళ్లి కాకపోయినా తండ్రి ఆస్తిలో కుమార్తెకు సమాన వాటా లభిస్తుంది.చట్టం ప్రకారం, ఒక తండ్రి తన మరణానికి ముందు తన వీలునామాలో కొడుకు పేరును మాత్రమే చేర్చినట్లయితే మరియు అతని కుమార్తె పేరును చేర్చకపోతే, అటువంటి పరిస్థితిలో కుమార్తెలు తమ తండ్రి ఆస్తిని క్లెయిమ్ చేయలేరు.

తండ్రి కొనుగోలు చేసిన ఆస్తి:

తండ్రి ఆస్తిని కొనుగోలు చేస్తే, దానిని ఎవరికి ఇవ్వాలో అతను ఎంచుకోవచ్చు.హిందూ వారసత్వ సవరణ, చట్టం, 2005 వారసత్వ ఆస్తిలో కుమారులతో పాటు కుమార్తెలకు సమాన హక్కులను అందిస్తుంది. తండ్రి వీలునామా రాయకుండా చనిపోతే, కూతురు ఆస్తిని వేరుచేయాలని కోర్టును ఆశ్రయించవచ్చు. ఆమె ఆస్తి హక్కులను అమలు చేయడానికి, సంబంధిత చట్టాల ప్రకారం ఆమె హక్కులను అర్థం చేసుకోవడానికి మరియు ఆ హక్కులను రక్షించడానికి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఒక కేసును ఫైల్ చేయడానికి న్యాయవాది ఆమెకు సహాయం చేయవచ్చు.

# రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన సదస్సులు నిర్వహించాలి

సిద్దిపేట: మత్తు పదార్థాల వినియోగ నిషేధం పై అన్ని శాఖలు సమన్వయంతో అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తెలిపారు. ఐడిఓసి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రహదారుల వెంట స్పీడ్ బ్రేకర్లు, చెట్ల పొదలు లేకుండా తొలగించాలని, ఇంకా తొలగించవలసినవి ఉన్నట్లు గుర్తించినట్లయితే వారంలోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. రోడ్డు, రద్దీ ప్రాంతాల్లో బస్సులు, ఇతర వాహనాలను ఆపడం లేదా పార్కింగ్ చేయడం వంటివి జరగకుండా ఆర్టీసీ, పోలింస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో నిర్వహించే బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ‘ఉస్మానియా’ రహదారుల సర్వే

**– అధికారులకు సీఎం ఆదేశం**

హైదరాబాద్: గోషామహల్ స్టేడియంలో నిర్మిస్తున్న కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవన నిర్మాణం కోసం రహదారుల సర్వే చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు హైదరాబాద్‌లోని తన నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఆస్పత్రి రహదారులపై పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణం కోసం తక్షణమే సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. ఆస్పత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్నీ శాఖలతో సమన్వయం కోసం నోడల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్ నియామించారు. సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ,హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

# అలా చేసి చూడు.. వికెట్లు పడకపోతే నన్ను అడుగు

### బుమ్రా సలహాను వివరించిన సిరాజ్



న్యూజిలాండ్‌తో సొంత గడ్డపై జరిగిన టెస్టు సిరీస్ లో పేలవ ప్రదర్శనతో టీమ్ఇండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు.

ఇప్పుడు బోర్డర్ గావస్కర్ ట్రోఫీ లో భాగంగా తొలి టెస్టు లో ఆస్ట్రేలియాపై మొత్తం 5 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. తాను పుంజుకోవడం వెనక స్టార్ పేసర్ బుమ్రా ఉన్నట్లు.. ఈ క్రెడిట్ అంతా అతడికే దక్కుతుందని వివరించాడు.

సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 0-3 తేడాతో వైట్‌వాష్ అయిన టెస్టు సిరీస్‌లో సిరాజ్ రెండు వికెట్లు మాత్రమే తీశాడు. అయితే ఆ తర్వాత పుంజుకొని ఆసీస్‌తో మొదటి టెస్టులో ఐదు వికెట్లు పడగొట్టాడు. తొలి టెస్టు కెప్టెన్, స్టార్ పేసర్ బుమ్రా ఇచ్చిన సలహాలు తనకు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపాడు.

"బుమ్రా భాయ్‌తో నేను ఎప్పుడూ మాట్లాడుతుంటా. తొలి మ్యాచ్‌కు ముందు కూడా మాట్లాడా. బౌలింగ్‌లో నేను ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరించాను. అతడు ఒక్కటే చెప్పాడు.. 'వికెట్ల కోసమే చూడకు. ఒకే ప్రాంతంలో నిలకడగా బంతులు వేయడానికి ప్రయత్నించు. బౌలింగ్‌ను ఆస్వాదించు. అప్పటికీ ఇంకా వికెట్లు దక్కకపోతే.. మళ్లీ నా దగ్గరికి రా' అని భరోసా ఇచ్చాడు. దీంతో నా బౌలింగ్‌ను మార్చుకున్నాను. వికెట్లు తీయగలిగాను" అంటూ వివరించాడు సిరాజ్. మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ కూడా తనకు సలహాలు ఇచ్చాడని.. అతడు తన బౌలింగ్‌ను ఎంతోకాలం నుంచి గమనిస్తున్నాడని సిరాజ్ తెలిపాడు.

ఆసీస్‌ను 3-2తో ఓడించినా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు భారత్! సమీకరణాలు ఇలా

పెర్త్ టెస్టులో టీమ్ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే కుప్పకూలినా.. ఆ తర్వాత అద్భుతంగా పునరాగమనం చేసింది. ప్రత్యర్థి జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 104 పరుగులకే ఆలౌట్ చేయడంలో బుమ్రా నేతృత్వంలోని పేసర్లు కీలక పాత్ర పోషించారు. బుమ్రా 5 వికెట్లు తీయగా.. సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఇక ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా, సిరాజ్ చెరో మూడు వికెట్లు తీసి.. ఆసీస్‌ను వారి సొంతగడ్డపైనే మట్టికరిపించడంలో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ సిరాజ్ (1/18)తో ఆకట్టుకున్నాడు. ఇందులో భారత్ 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది.

ఇక ఆస్ట్రేలియాతో రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి ఆడిలైడ్ వేదికగా ప్రారంభం కానుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది.

# రాణించిన గిల్, యశస్వి ఆకట్టుకున్న నితీశ్, వాషింగ్టన్

### వార్మప్ మ్యాచ్‌లో భారత్ గెలుపు



కాన్‌బెర్రా (ఆస్ట్రేలియా) : ఏకైక పింక్ బాల్ వార్మప్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా మెరుగైన ప్రదర్శన చేసింది. వర్షం కారణంగా తొలి రోజు ఆట రద్దు కావటంతో.. రెండో రోజు ఇరు జట్లు 46 ఓవర్ల చొప్పున ఆడాయి. భారత బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. యువ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (50, 62 బంతుల్లో 7 ఫోర్లు) అర్ధ సెంచరీతో మెరిశాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (45, 59 బంతుల్లో 9 ఫోర్లు) తనదైన శైలిలో రాణించాడు. యువ ఆల్‌రౌండర్లు నితీశ్ కుమార్ రెడ్డి (42, 32 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), వాషింగ్టన్ సుందర్ (42 నాటౌట్, 36 బంతుల్లో 5 ఫోర్లు) ఆకట్టుకున్నారు. రవీంద్ర జడేజా (27, 31 బంతుల్లో 3 ఫోర్లు) సైతం మెప్పించాడు. సమిష్టిగా రాణించటంతో 46 ఓవర్లలో భారత్ 257/4 పరుగులు చేసింది. ఆరు వికెట్ల తేడాతో ఆసీస్ పీఎం ఎలెవన్‌పై సాధికారిక విజయం సాధించింది. యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్ (27) ఓపెనింగ్ జోడీ వార్మప్‌లో కొనసాగింది. రోహిత్ శర్మ (3) మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చినా.. పెద్దగా పరుగులు చేయలేదు. విరాట్ కోహ్లికి విశ్రాంతి లభించింది.

తొలుత ఆసీసీ పీఎం ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ శామ్ (107, 97 బంతుల్లో 14 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో రాణించగా.. టెయిలెండర్ హన్నో జాకబ్స్ (61, 60 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), జాక్ క్లైటన్ (40, 52 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. భారత యువ పేసర్ హర్షిత్ రానా (4/44) నాలుగు వికెట్ల ప్రదర్శన చేశాడు. పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా వార్మప్ మ్యాచ్ నుంచి విశ్రాంతి తీసుకున్నాడు. భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు ఆడిలైడ్‌లో ఈ నెల 6 నుంచి ఆరంభం కానుంది.

# ఐసీసీ చైర్మన్‌గా జై షా



దుబాయ్ : కేంద్ర హోంశాఖ మంత్రి కుమారుడు, బీసీసీఐ మాజీ కార్యదర్శి జై షా ఆదివారం నుంచి ఐసీసీలో సరికొత్త శకాన్ని మొదలుపెట్టాడు. 36 ఏండ్ల జై షా.. డిసెంబర్ 1న ఐసీసీ కొత్త చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ పదవి చేపట్టిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడు. 'ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఐసీసీ డైరెక్టర్లు, సభ్య దేశాల మద్దతుకు ధన్యవాదాలు. లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ ఉండబోతున్న తరుణంలో బాధ్యతలు చేపట్టడం ఉత్సాహంగా ఉంది. అందరి సహకారంతో ఆటను పురోగతి బాటలో నడిపించేందుకు కృషి చేస్తానని' జై షా తెలిపారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా, ఐసీసీ ఫైనాన్స్-కమర్షియల్ అఫైర్స్ కమిటీ చైర్మన్‌గా జై షా పని చేశారు. ఐసీసీ చైర్మన్‌గా జై షా తొలి వారంలోనే కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ప్రస్తుతం పీటముడి నెలకొంది. టోర్నమెంట్ పూర్తిగా పాకిస్థాన్‌లో జరగాలని పీసీబీ పట్టుబడుతోండగా.. భారత్ మాత్రం హైబ్రిడ్ మోడల్‌కు మొగ్గుచూపిస్తుంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదంలో ఉన్న పీసీబీ.. హైబ్రిడ్ మోడల్‌లో భారత మ్యాచ్‌లను దుబారు లేదా ఇతర తటస్థ వేదికపై నిర్వహించేందుకు అంగీకరించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకట్రెండు రోజుల్లో ఈ అంశంపై పూర్తి స్పష్టత రానుంది.

# రూ.23 కోట్ల ఆటగాడు కాదు..

# ఆ జట్టుకు రూ.1.5 కోట్ల ప్లేయరే కెప్టెన్..?



ఈ సారి ఐపీఎల్ లో కెప్టెన్ల కొరత సమస్యను చాలా జట్లు ఎదుర్కొంటున్నాయి. అందులో ఒకటి కోల్‌కతా నైట్‌రైడర్స్ %గత ఐపీఎల్ సీజన్ లో జట్టును విజేతగా నిలబెట్టినప్పటికీ.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌నే వదులుకుంది కోల్‌కతా. దీంతో ఇప్పుడు కొత్త కెప్టెన్ కోసం అన్వేషణ ప్రారంభించింది. వేలంలో భారీ మొత్తానికి తిరిగి సొంతం చేసుకున్న వెంకటేశ్ అయ్యర్ కే కెప్టెన్సీ పగ్గాలు అప్పగిస్తారని తొలుత వార్తలు వచ్చాయి. అయితే.. సీనియర్ అయిన అజింక్య రహానె కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధమైనట్లు తాజా సమాచారం. ఇటీవల జరిగిన మెగా వేలం లో కోల్‌కతా.. వెంకటేశ్ అయ్యర్‌ను రూ. 23.75 కోట్లు వెచ్చించి దక్కించుకుంది. అదే సమయంలో రహానెను రూ. 1.5 కోట్ల బేస్ ప్రైజ్‌కే సొంతం చేసుకుంది. భారీ మొత్తానికి దక్కించుకున్న అయ్యర్ కంటే.. ఎంతో అనుభవమున్న రహానెకు వచ్చే సీజన్ జట్టు బాధ్యతలను అప్పగించాలని ఫ్రాంచైజీ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

ఆసీస్‌ను 3-2తో ఓడించినా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు భారత్! సమీకరణాలు ఇలా

కెప్టెన్సీ విషయంలో రహానె ఇప్పటికే నిరూపించుకున్నాడు. టీమ్ఇండియాను గతంలో పలుసార్లు ముందుండి నడిపించాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీలో ముంబయి జట్టు కెప్టెన్. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కోల్‌కతా కెప్టెన్సీ విషయంలో ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

"నిజమే.. ప్రస్తుతానికి రహానెకు కోల్‌కతా కొత్త కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని ఫ్రాంచైజీ 90 శాతం ధ్రువీకరణకు వచ్చింది. సారథ్య బాధ్యతల కోసమే అతడిని వేలంలో తీసుకుంది" అంటూ ఆ జట్టు వర్గాలు వెల్లడించినట్లు ఓ మీడియా కథనంలో పేర్కొంది.

అంతకుముందు కెప్టెన్సీ రేసులో తానూ ఉన్నట్లు వెంకటేశ్ అయ్యర్ చెప్పిన విషయం తెలిసిందే. "జట్టు కోసం ప్రతి ఒక్కరూ ఆడేలా వాతావరణాన్ని సృష్టించడం కెప్టెన్ బాధ్యత. ఆ బాధ్యతలు అప్పగిస్తే.. స్వీకరించడనాకి ఎంతో సంతోషంగా ఉన్నాను" అంటూ చెప్పాడు. నితీశ్ రాణా లేనప్పుడు గతంలో జట్టును పలుసార్లు ముందుండి నడిచిపించినట్లు తెలిపాడు.

అయితే.. వచ్చే సీజన్‌కు రహానెకు పూర్తిస్థాయి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించి, వెంకటేశ్‌కు వైస్ కెప్టెన్సీని ఇవ్వాలని కేకేఆర్ యాజమాన్యం భావిస్తున్నట్లు సమాచారం. మరి ఆ జట్టు ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించనుందే చూడాలి.

# ఉత్సాహంగా పికిల్‌బాల్ టోర్నమెంట్

### చాంపియన్స్ అనిరుధ్, విక్రమ్ లగడపాటి



హైదరాబాద్ : ఆద్యంతం ఉత్సాహంగా సాగిన ఆల్ ఇండియా టోర్నమెంట్‌లో అనిరుధ్ సోమ్‌పల్లి, విక్రమ్ లగడపాటి టైటిల్ సాధించారు. ఓ ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణం కోసం నిధుల సమీకరణకు కొండాపూర్‌లోని పికిల్‌బాల్ ఏరినాలో డిసెంబర్ 1న టోర్నమెంట్ నిర్వహించారు. ఫండ్ రైజర్ టోర్నమెంట్‌కు విశేష స్పందన రావటంతో రోజంతా మ్యాచులు సాగాయి. పికిల్‌బాల్ పోటీలతో పాటు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన, ఫిట్‌నెస్‌పై వర్క్‌షాపులు నిర్వహిస్తూ సందడిగా జరిగింది. దాసోస్ క్యాబినెట్స్, ఏరెటె హాస్పిటల్స్, నేయ స్కిన్ క్లినిక్ సహా సాత్విక రుచులు ఈ ఫండ్ రైజింగ్ టోర్నమెంట్‌కు మద్దతు పలికాయి.

# అమన్ సెంచరీ.. జపాన్‌పై దంచికొట్టిన యువ భారత్



షార్జా: అండర్-19 ఆసియా కప్ లో భాగంగా గ్రూప్ ఎలో భారత్, జపాన్ జట్లు తలపడుతున్నాయి. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన యువ భారత్ జట్టు దంచికొట్టింది.

నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 339 పరుగుల భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ మహ్మద్ అమన్ (122లిబీ 118 బంతుల్లో 7 ఫోర్లు) శతకం బాదాడు. ఓపెనర్ ఆయుష్ మాత్రే (54బీ 29 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ (23బీ 23 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు.

సిద్ధార్థ్ (35) ఫర్వాలేదనిపించగా.. మిడిల్ ఆర్డర్‌లో వచ్చిన కార్తికేయ (57బీ 50 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకంతో మెరిశాడు. చివర్లో హార్దిక్ రాజ్ (25లిబీ 12 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. ఓపెనర్లు ఆయుష్, వైభవ్ తొలి వికెట్‌కు 65 పరుగులు జోడించగా.. అమన్, కార్తికేయ జోడీ నాలుగో వికెట్‌కు 122 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. జపాన్ బౌలర్లలో హ్యూగో కెల్లీ 2, కీఫెర్ యమమోటో 2, కజుమా కటో స్టాఫోర్డ్, ఆరవ్ తివారీ చెరో వికెట్ పడగొట్టారు.

ఈ టోర్నీలో పాకిస్థాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 43 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే.

# ఆసీస్ పీఎం ఎలెవన్ తో ప్రాక్టీస్ మ్యాచ్...

## టీమిండియా విజయం

**డిసెంబరు 6 నుంచి భారత్-ఆసీస్ పింక్ బాల్ టెస్టు**

**సన్నాహకంగా రెండ్రోజుల ప్రాక్టీస్ మ్యాచ్**

**ఆసీస్ పీఎం ఎలెవన్ జట్టుపై టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్**

**6 వికెట్లతో టీమిండియా విన్**




ఐదు టెస్టుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. నవంబరు 22న ప్రారంభమైన తొలి టెస్టులో టీమిండియానే విజేతగా నిలిచింది. టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య రెండో టెస్టు డిసెంబరు 6 నుంచి అడిలైడ్ వేదికగా జరగనుంది. అయితే, ఈ టెస్టు డే/నైట్ విధానంలో పింక్ బాల్ తో జరగనుంది. అందుకోసం టీమిండియా... ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్ జట్టుతో రెండ్రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది.

కాన్ బెర్రాలోని మనూకా ఓవల్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టీమిండియా 6 వికెట్లతో విజయం సాధించింది. టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. దాంతో, మొదట బ్యాటింగ్ కు దిగిన పీఎం ఎలెవన్ జట్టు తొలి ఇన్నింగ్స్ లో 43.2 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌట్ అయింది. యువ బౌలర్ హర్షిత్ రాణా 4 వికెట్లతో సత్తా చాటాడు. ఆకాశ్ దీప్ 2, సిరాజ్ 1, ప్రసిద్ధ్ కృష్ణ 1, వాషింగ్టన్ సుందర్ 1, రవీంద్ర జడేజా 1 వికెట్ తీశారు.

ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ జట్టులో ఓపెనర్ శామ్ కోన్ స్టాస్ (107) సెంచరీతో రాణించాడు. మిడిలార్డర్ లో జాక్ క్లేటన్ 40 పరుగులు చేయగా... లోయరార్డర్ లో హన్నో జాకబ్స్ 61 పరుగులు చేశాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఆట ముగిసే సమయానికి మొదటి ఇన్నింగ్స్ లో 5 వికెట్లకు 257 పరుగులు చేసింది.

ఓపెనర్ యశస్వి జైస్వాల్ 45, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ 25 (రిటైర్డ్ హర్ట్), శుభ్ మాన్ గిల్ 50 (రిటైర్డ్ హర్ట్) తో ఆకట్టుకున్నారు. ఇక, తెలుగుతేజం నితీశ్ రెడ్డి తన బ్యాటింగ్ విన్యాసాలతో మరోసారి అలరించాడు. వైట్ బాల్ క్రికెట్ తరహాలో ఆడిన నితీశ్ రెడ్డి 32 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్ తో 42 పరుగులు సాధించాడు.

వాషింగ్టన్ సుందర్ 36 బంతుల్లో 5 ఫోర్లతో 42 పరుగులు చేసి క్రీజులో కొనసాగుతున్నాడు. జడేజా 27 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ బౌలర్లలో చార్లీ ఆండర్సన్ 2, లాయిడ్ పోప్ 1, మాట్ రెన్షా 1, జాక్ క్లేటన్ 1 వికెట్ తీశారు.

# బ్యాడ్మింటన్ ఛాంపియన్ సింధు..



లక్షసేన్, గాయత్రి జోడీలకూ టైటిళ్లు

సయ్యద్ మోడీ అంతర్జాతీయ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్

లక్నో: ప్రతిష్ఠాత్మకమైన సయ్యద్ మోడీ అంతర్జాతీయ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు అదరగొట్టారు. ఆదివారం జరిగిన టైటిల్ పోరులో మహిళల సింగిల్స్‌లో స్టార్ షట్లర్ పివి సింధు అలవోకగా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో చైనాకు చెందిన వు లు యుపై 21-14, 21-16తో వరుస గేమ్‌లలో గెలుపొంది టైటిల్ కైవసం చేసుకుంది. దీంతో సింధు ఖాతాలో మూడో టైటిల్ వచ్చి చేరింది. అంతకుముందు 2017లో తొలి టైటిల్ నెగ్గిన సింధు.. 2022లో రెండో టైటిల్ సొంతం చేసుకుంది.

ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ కూడా ఫైనల్‌లో గెలుపొందాడు. సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జాసన్ తెపై 21-6, 21-7తో సునయాస విజయాన్నందుకొని, తొలిసారి టైటిల్ సాధించాడు. మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్‌ట్రీసా జాలి జోడీ అద్భుతం చేసింది. హోరాహోరీగా సాగిన టైటిల్ పోరులో బావొ లి జింగ్‌లి కియాన్(చైనా) జోడిపై 21-18, 21-11 తేడాతో విజయం సాధించింది. గాయత్రి-ట్రీసా జోడీకిది తొలి సూపర్ 300 టైటిల్ కావడం విశేషం. సయ్యద్ మూడీ టైటిల్ గెలిచిన తొలి భారత మహిళల డబుల్స్ జోడీగా గాయత్రి జోడీ రికార్డు నెలకొల్పింది. ఈ జోడీ 2022 ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచింది.

# చరిత్ర సృష్టించిన విండీస్ క్రికెటర్



హైదరాబాద్: వెస్టిండీస్ క్రికెటర్ క్రెగ్ బ్రాత్‌వైట్ సరికొత్త చరిత్ర సృష్టించారు. వరుసగా 86 టెస్టులు ఆడిన విండీస్ ప్లేయర్‌గా ఆయన ఘనత సాధించారు. ఈ క్రమంలో 52 ఏళ్ల క్రితం నమోదైన గార్ఫీల్డ్ సోబర్స్ (85) రికార్డును బ్రాత్ వైట్ అధిగమించారు. 2014 నుంచి 2024 వరకు ఆయన ఒక్క టెస్టు మ్యాచ్ కూడా మిస్ కాలేదు. కాగా 32 ఏళ్ల బ్రాత్ వైట్ తన పదేళ్ల కెరీర్‌లో ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడకపోవడం విశేషం.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**